

43 కుటుంబాల్లో వెలుగులు నింపిన సింగరేణి అధినేత బలరామ్ 2లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 07- 09- 2025 | సంపుటి : 16 | సంచిక : 14 | పేజీలు : 13 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## బీఆర్ఎస్ పార్టీలో ప్రకంపనలతో కేసీఆర్‌కు

# కోలుకోలేని దెబ్బ?











- అంతర్గతకలహాలవల్ల ఒక్కసారిగా పార్టీభవిష్యత్తు ప్రశ్నార్థకం?
- కవిత తిరుగుబాటు, సస్పెన్షన్‌లతో నాయకత్వంపై ప్రశ్నలు?
- కేసీఆర్‌పై మానసిక ఒత్తిడి,ఆరోగ్య సమస్యలపై ఊహించని గాయం?
- మూడు నెలల ఆలస్యంతో చర్యలు పార్టీలో నియంత్రణ లోపమా?
- రాష్ట్రసాధన చరిత్రసృష్టించిననేత కుమార్తెను నివారించలేని దుస్థితా?
- పార్టీని, కుటుంబాన్ని సమన్వయం చేయడంలో విఫలమయ్యారా?
- కుటుంబ కుంపటితో స్థానికఎన్నికలు సవాళ్లుగా మారనున్నాయా?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :** బీఆర్ఎస్‌లో కలకలం రేపిన పార్టీ అధినేత కె.చంద్ర శేఖర్‌రావు కూతురు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుగుబాటు, సస్పెన్షన్, ఆ పార్టీలో అంతర్గత కల హాలు ఒక్క సారిగా పార్టీ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాయి. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని జనంలోకి తీసుకెళ్లి, రాష్ట్ర సాధనలో చరిత్ర సృష్టించిన నాయకుడు, ఇప్పుడు సొంత కుమార్తె నుంచి వచ్చిన ఎదురుదాడితో మానసికంగా, రాజకీయంగా ఒత్తిడిలో పడ్డారు. సొంత ఇంట్లో కవిత వల్ల అంతర్గత కలహాల కవిత సస్పెన్షన్ బీఆర్ఎస్‌లో కేవలం ఒక క్రమశిక్షణా చర్య కాదు, అది పార్టీలోని అంతర్గత విభేదాలను బయట పెట్టిన ఒక రాజకీయ భూకంపం. కవిత, తన బంధువులైన హరీశ్‌రావు, సంతోష్‌కుమార్‌పై కాళేశ్వరంలో అవినీతి ఆరోపణలు చేసి, ఈ ఆరోపణలు తన తండ్రి కేసీఆర్‌పై మచ్చ తెచ్చాయని ఆరోపించడం ద్వారా పార్టీలో గందరగోళం సృష్టించింది. ఈ ఆరోపణలు కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న విమర్శలకు బలం చేకూర్చాయి. దీంతో కేసీఆర్‌పై సీబీఐ దర్యాప్తు ఒత్తిడి మరింత పెరిగింది. కవిత గత మూడు నెలలుగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లోపాల్గొంటూ, హరీశ్ రావు, సంతోష్ కుమార్‌తోపాటు కేటీఆర్‌పై కూడా విమర్శలు గుప్పించింది. ఆమె తన సోదరుడు కేటీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలమయ్యాడని ఆరోపించడం, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని విమర్శించడం బీఆర్ఎస్ నాయకత్వానికి సవాల్‌గా మారింది. ఈ పరిణామాలు కేసీఆర్‌ను సస్పెన్షన్ నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి చేశాయి. కానీ ఈ చర్యకు ఆయన మూడు నెలలపాటు ఆలస్యం చేయడం పార్టీలో నియంత్రణ కోల్పోయినట్లు సంకేతాలు ఇచ్చింది.

**కేసీఆర్‌పై మానసిక ఒత్తిడి ?**

కేసీఆర్‌కు ఈ ఎపిసోడ్ కేవలం రాజకీయ సమస్య కాదు, వ్యక్తిగతంగా

మిగతా 2వ పేజీలో..



# పులకించిన భక్తజనం

- శోభాయమానంగా గణేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జనం పూర్తి



**హైదరాబాద్- నీలగిరివార్త :** వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగర తీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు.వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయ ధ్వానాల మధ్య మహాగణపతికి

మిగతా 2వ పేజీలో..

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

- కాళేశ్వరంతో కమీషన్లు లాగారు
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు
- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు



**వనపర్తి - నీలగిరివార్త :** కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్ద మందడి మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు- బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు

మిగతా 2వ పేజీలో..

# ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా!

- కవిత విమర్శలపై హరీష్ స్పందన
- తన పాతికేళ్ల రాజకీయ జీవితం అంతా తెరిచిన పుస్తకం
- పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావటానికి పనిచేస్తాం



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)** కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అంతా హరీష్ రావుదే నంటూ కల్వకుంట్ల కవిత చేసిన విమర్శలపై ఇంతకాలం మౌనం వహించిన మాజీ మంత్రి హరీష్ రావు ఎట్టకేలకు స్పందించారు. తన విదేశీ పర్యటన ముగించుకుని శనివారం (సెప్టెంబర్ 6) హైదరాబాద్ చేరుకున్న హరీష్‌రావు మీడియాతో మాట్లాడుతూ తన పాతికేళ్ల రాజకీయ జీవితం అంతా తెరిచిన పుస్తకం అన్నారు.గత కొంత కాలంలో బీఆర్ఎస్ పైనా, తనపైనా కొన్ని రాజకీయ పార్టీలూ, కొందరు నేతలూ చేస్తున్న విమర్శలనే కవిత మళ్లీచేశారని హరీష్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, సంతోష్‌రావులే తెర వెనక ఉండి కథ

మిగతా 2వ పేజీలో..



హైదరాబాద్ నగర సమీపంలో

## రూ.12 వేల కోట్ల డ్రగ్స్ లభ్యం

- డ్రగ్స్ తయారీకి వాడే 32 వేల లీటర్ల రా మెటీరియల్ సీజ్!
- మేడ్చల్ కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీ కేంద్రం పోలీసులు గుర్తింపు
- గుట్టుగా డ్రగ్స్ తయారీని మహారాష్ట్ర పోలీసుల పట్టివేత
- ఈ కేసుకు సంబంధించి మేడ్చల్ లో 13 మంది అరెస్ట్

2లో..

## యూరియాపై ప్రభుత్వ

# తీరు అనుమానాస్పదం

- ప్రజల్లో కాంగ్రెస్ పట్ల పూర్తి వ్యతిరేకత
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు



**నిజామాబాద్- నీలగిరివార్త :** యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత దుర్మార్గమైన ఆలోచన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణం అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పరిపాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కెసిఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, త్వరలో రాష్ట్రంలో ఉపఎన్నికలు రావడం ఖాయమని అన్నారు. స్పీకర్ లేదా ఫిరాయింపుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల కాలంలో ఉప ఎన్నికలు

మిగతా 2వ పేజీలో..

# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

**కోటి రూపాయల కలశం తస్కరణ**





**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువైనదని, దాని విలువ దాదాపు కోటి

మిగతా 2వ పేజీలో..



యూరియా కోసం

## కొట్టుకున్న ఆడవాళ్లు

- మహబూబాబాద్‌లో ఓ షాపుపై రాళ్లు రువ్వి గోదాంకు నిప్పు
- వరి విస్తీర్ణం పెరగడంతో యూరియాకు ఊహించని డిమాండ్!
- యూరియా సరిపడా అందుబాటులో లేకపోవడంతో రైతుల ఆందోళన

2లో..



## ఆరా తీస్తున్న విజిలెన్స్..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి కార్మికుల క్వార్టర్స్ కేటాయింపులో అవినీతి చోటుచేసుకుందనే ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు మందమర్రి ఏరియాలో వివరాలు గోప్యంగా సేకరిస్తున్నట్లు సమాచారం. నిబంధనల ప్రకారం కేటాయించాల్సిన సింగరేణి క్వార్టర్స్‌లో నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా యూనియన్ నాయకులు అధికారులతో కలిసి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 50 లక్షల్లో అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. విజిలెన్స్ అధికారుల రంగప్రవేశంతో బిక్కుబిక్కుమంటున్నారు అధికారులు యూనియన్ నాయకులు. సంవత్సరాల తరబడి డ్యూటీలు చేయకుండా కంపెనీ నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకుంటూ జీతాలు తేరగా పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు కార్మిక కష్టజీవులు.

## ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

మొదటిపేజీ తరువాయి..

రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్స్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

## యూరియాపై ప్రభుత్వ తీరు అనుమానాస్పదం

మొదటిపేజీ తరువాయి..

వస్తాయని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. గట్టుదాటిన వారి పదవులు పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో ఉన్న ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేలా పరిస్థితి రాబోతోందని అన్నారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, గత ప్రభుత్వం అప్పులు చేసిందని కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని వేముల మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్ల పైగా అప్పులు చేసిందని, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు.

## ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

### గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం- నీలగిరివార్త :** ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి -జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు.

## 43 కుటుంబాల్లో వెలుగులు

# నింపిన సింగరేణి అధినేత బలరామ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ లు జే.ఎం.ఈ.టీ.లో వివిధ కారణాలతో టర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలతో మరో అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువ పత్రాలను సమర్పించ లేకపోవడంతో విధుల నుండి తొలగించిన నేపథ్యంలో లేబర్ కమిషనర్, సింగరేణి సంస్థ, ఐ.టి.యూ.సి.ల మధ్య జరిగిన త్రైపాక్షిక ఒప్పందంతో అవకాశం దక్కింది. పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ లకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించవలసి



ఉంటుందని తెలిపారు. అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందని దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారని తెలిపారు. మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలని మరో అవకాశం రావడం అదృష్టంగా భావించి కష్టపడి కాకుండా ఇష్టపడి బాధ్యతతో పని చేయాలని అన్నారు. 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీల జే.ఎం.ఈ.టీ వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ పరీక్షలలో ఫిట్ అయిన వారికి జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ గ్రేడ్ – సి.గా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తెలియజేశారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ ప్రపంచంలో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

## హైదరాబాద్ నగర సమీపంలో రూ.12 వేల కోట్ల డ్రగ్స్ లభ్యం

- డ్రగ్స్ తయారీకి వాడే 32 వేల లీటర్ల రా మెటీరియల్ కూడా సీజ్!
- మేడ్చల్ కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీ కేంద్రం పోలీసులు గుర్తింపు
- గుట్టుగా డ్రగ్స్ తయారీని మహారాష్ట్ర పోలీసుల పట్టివేత
- ఈ కేసుకు సంబంధించి మేడ్చల్‌లో 13 మంది అరెస్ట్



**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త) :**

హైదరాబాద్ నగర సమీపంలో మేడ్చల్‌లో ఒక కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారవుతు న్నట్లు మహారాష్ట్ర పోలీసులు గుర్తించారు. దీంతో ఇంతవరకూ గుట్టుగా డ్రగ్స్ తయారీని పట్టుకున్నారు.మేడ్చల్ జిల్లాలో మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ పోలీసుల ఆపరేషన్‌లో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమయ్యాయి.ఒక కెమికల్ ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారీకివాడే 32వేల లీటర్ల రా మెటీరియల్ కూడా సీజ్ చేశారు. మహారాష్ట్రలో బంగ్లాదేశ్‌కు చెందిన మహిళ అరెస్ట్ అవ్వడంతో ఈ డ్రగ్స్ గుట్టు బయటపడింది. ఈ కేసుకు సంబంధించి మేడ్చల్‌లో 13 మందిని అరెస్ట్ చేశారు.ఈ కెమికల్ ఫ్యాక్టరీలో ఎండీ, ఎక్స్‌టాసీ, మోలీ, ఎక్స్‌టీసీ పేర్లతో డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డ్రగ్స్ తయారు చేసేందుకు కావలసిన కాంపోనెంట్స్ భారీగా లభ్యమయ్యాయన్నారు. కంపెనీని సీజ్ చేశారు.

## యూరియా కోసం కొట్టుకున్న ఆడవాళ్లు

- మహబూబాబాద్ లో ఓ షాపుపై రాళ్లు రువ్వి గోదాంకు నిప్పు.
- వరి విస్తీర్ణం పెరగడంతో యూరియా కు ఊహించని డిమాండ్!
- యూరియా సరిపడా లేకపోవడంతో రైతుల ఆందోళన

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరి నాట్లు విస్తారంగా వేశారు. ప్రస్తుతం ఆ పంటకు యూరియా వేయాల్సిన అవసరం ఉంది.వరి విస్తీర్ణం పెరగడంతో యూరియాకు ఊహించని డిమాండ్ ఏర్పడింది. పైనుంచి సప్లై కూడా తక్కువగా ఉండడంతో విపత్కర పరిస్థితి ఏర్పడింది. యూరియా సరిపడా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో యూరియా కొరత అధికంగా ఉంది. ఇక్కడ ఈ ఏడాది వరి సాగు విపరీతంగా పెరిగింది. వరికి యూరియా కావలసి రావడంతో రైతులు పీఏసీఎస్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తెల్లవారుజామునుండే పీఏసీఎస్ కేంద్రాల దగ్గరికి వచ్చి పడిగాపులు పడుతున్నారు. ఆధార్ జిరాక్స్ లు ఇచ్చి రోజులు గడుస్తున్నప్పటికీ యూరియా బస్తాలు ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు. గురువారం మహబూ



బాబాద్‌లోని ఓ షాపులో రైతులు ఆందోళనకు దిగారు. రాళ్లు రువ్వారు. గోదాంకు నిప్పు పెట్టడానికి ప్రయత్నించారు. ఈ సంఘటన మర్చిపోకముందే శుక్రవారం అక్కడ యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇద్దరు మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకున్నారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.ఈ వీడియోను గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండగా యూరియా ఆశించిన స్థాయిలో సప్లై కాకపోవడంతో ఇదంతా జరుగుతోందని దీనంతటికీ కేంద్ర ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో ప్రకంపనలతో కేసీఆర్‌కు కోలుకోలేని దెబ్బ?

మొదటిపేజీ తరువాయి..

కూడా ఒక భారీ దెబ్బ. 70 ఏళ్లు దాటిన వయస్సులో, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఆయనకు, సొంత కుమార్తె నుంచి ఎదురుదాడి ఊహించని గాయం కలిగించింది. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని ఒక్కటిగా నడిపిన కేసీఆర్, ఇప్పుడు సొంత కుటుంబంలోనే విభేదాలను సమన్వయం చేయలేకపోతున్నారని విమర్శలు వస్తున్నాయి. కవిత ఆరోపణలు కేసీఆర్‌ను నేరుగా లక్ష్యం చేయకపోయినా,ఆమె హరీశ్‌రావు,సంతోష్‌పై చేసిన ఆరోపణలు కేసీఆర్ నాయకత్వంపైనే ప్రశ్నలు లేవనెత్తాయి.ఈ ఆరోపణలు కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తును మరింత ఊతం ఇచ్చాయి, దీంతో పార్టీ ఇమేజ్ దెబ్బతింది. మరోవైపు, కవిత సస్పెన్షన్ తర్వాత ఆమె తన ఎమ్మెల్సీ పదవితోపాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయడం బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించింది. ఆమె నడిపిస్తున్న తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా కొత్త రాజకీయ మార్గం ఎంచుకునే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇది బీఆర్ఎస్‌కు మరింత రాజకీయ నష్టాన్ని కలిగించవచ్చు.

### కుటంబ కుంపటితో సవాళ్లు?

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు కీలకం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, పార్టీ ఇంకా బలమైన పునరాగమనం చేయలేకపోయింది. ఈ నేపథ్యంలో, కవిత సస్పెన్షన్, ఆమె రాజీనామా వంటి పరిణామాలు పార్టీ క్యాడర్‌లో గందరగోళం సృష్టించాయి. కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ఒత్తిడి పెంచుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు, కవిత ఆరోపణలు ఈ ఒత్తిడిని మరింత తీవ్రతరం చేశాయి. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ తన పట్టు నిలబెట్టుకోలేకపోతే, పార్టీ నుంచి మరిన్ని ఫిరాయింపులు, తిరుగుబాట్లు జరిగే అవకాశం ఉంది. నిజామాబాద్ వంటి ప్రాంతాల్లో కవిత ప్రభావం గణనీయంగా ఉన్నప్పటికీ, ఆమె సస్పెన్షన్ తర్వాత పార్టీ క్యాడర్‌లో నిరాశ, గందరగోళం వ్యాపించాయి. ఈ పరిస్థితుల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు వంటి నాయకులు పార్టీని ఒక్కటిగా ఉంచడం పెద్ద సవాల్‌గా మారింది.

### పార్టీని, కుటుంబాన్ని సమన్వయం చేయడంలో విఫలమయ్యారా?

ఒకప్పుడు తెలంగాణ ఉద్యమాన్ని ఒక తాకిడిలా నడిపించి, రాష్ట్ర సాధన సాధించిన కేసీఆర్, జాతీయ రాజకీయాల్లో కూడా ప్రభావం చూపారు. కానీ 2023 ఎన్నికల ఓటమి తర్వాత, ఆయన ప్రజల్లోకి రాకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం పార్టీ క్యాడర్‌లో నిరాశను కలిగించింది. ఇప్పుడు కవిత తిరుగుబాటు, సస్పెన్షన్ వంటి ఘటనలు ఆయన నాయకత్వంపై ప్రశ్నలు లేవనెత్తాయి. కేసీఆర్ ఒకవైపు పార్టీని, మరోవైపు కుటుంబాన్ని సమన్వయం చేయడంలో విఫలమయ్యారా? అన్న చర్చ జోరందుకుంది. కవిత సస్పెన్షన్‌తో ఆయన కఠిన నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఈ చర్య ఆలస్యమైందని, పార్టీలో నియంత్రణ కోల్పోయినట్లు సంకేతాలు ఇచ్చిందని విమర్శకులు అంటున్నారు. ఈ సంక్షోభం నుంచి బీఆర్ఎస్ బయటపడకపోతే, కేసీఆర్ గత వైభవం కేవలం చరిత్ర పుటల్లోనే మిగిలిపోయే ప్రమాదం ఉందని రాజకీయపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

### ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు. మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా-ఫ్రాన్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు- చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ అతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్‌తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు- పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ-మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## పులకించిన భక్తజనం

మొదటిపేజీ తరువాయి..

ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, టెలిఫోన్ భవన్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, -టెలిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷-లఫ్లైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు- అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.

## కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలే దని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిం దని ఆరోపించారు.రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామం లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నా!

మొదటిపేజీ తరువాయి..

నడిపించారు. అంతేకాదు కాంట్రాక్టర్ల నుంచి భారీగా ముడుపులు తీసుకున్నారంటూ తనపై తీవ్రస్థాయిలో చేసిన ఆరోపణలపై అంతా ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ హరీష్ ముక్తాయించారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చి ప్రజల కష్టాలు తొలగించడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని హరీష్ అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# దళితులను కించపరిస్తే సహించేదిలేదు

## కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటరీ నర్సింలు డిమాండ్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 6 :**

ఎంపీడీవో -ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల పై దళితులని కించపరుస్తూ బూతులు మాట్లాడిన కంగ్టి ఎంపిటిఓ, ఎంపీఓ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నారాయణఖేడ్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సహాయ కార్యదర్శి గణపతి అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు కాన్షీరాం.సిఐటియు నాయకులు యన్,రమేష్ మాట్లాడుతూ మంగళవారం నాడు 'గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కంగ్టి ఎంపీడివో కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేస్తుంటే ఎంపీడీవో -ఎంపీవో కార్మికుల దగ్గరికి వచ్చి బూతులు మాట్లాడుతూ ఎవడు ధర్నా చేయమన్నాడు దొంగనా కొడుకులు మహిళలకు లంజా లండీలు అంటూ మాట్లాడి మెట్లపై గెంటేసిన ఎంపీడీఓ ఎంపీఓ లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిచో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్ , రామ్ లాల్ ఉన్నారు



# ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నిమర్జనం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 06**

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలోనీ ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం భక్తి శ్రద్ధలతో భజన బృందాలతో ఊరేగింపుగా విగ్రహాన్ని తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు గ్రామ పెద్దలు యువత మహిళలు చిన్న పిల్లలు భక్తితో ఉత్సాహంగా పాల్గొని జై గణేశ జై జై గణేశా నినాదాలతో భక్తితో వాతావరణాన్ని మార్మోగించారు నిమర్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేయడం వలన కార్యక్రమం శాంతియుతంగా ముగిసింది ఆదర్శ యూత్ అధ్యక్షుడు లక్కీరాజ్ మాట్లాడుతూ నిమర్జనం కార్యక్రమానికి పిలవగానే వచ్చినటువంటి ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కు ప్రత్యేక కృతలు తెలియజేశాడు అనంతరం గ్రామ ప్రజలకు మరియు యూత్ సభ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని పర్యావరణాన్ని కాపాడాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు అనంతరం నిమర్జనం శాంతియుతంగా విజయవంతంగా ముగిసింది






# ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితా ఆవిష్కరణ

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే 6 నుండి 9వ తారీకువరకు తెలుపవచ్చు - ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6**

మునగాల:తెలంగాణ ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారం ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్టయితే తెలుపవచ్చునని మునగాల మండల ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్ శనివారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రానున్న ఎంపీటీ సీ/ జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను, మునగాల మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. మొత్తం 67 పోలింగ్ కేంద్రాలు, పురుషులు17,695, స్త్రీలు 18,699, మొత్తం36,394 ఓటర్లు ఉన్నారు,మండలపరిధిలో జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6 తారీకు నుండి.9 తారీఖు వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని ఆయనతెలిపారు.

ఈకార్యక్రమంలో ఎం.పీ.ఓ. డి నరేష్, సీనియర్ అసిస్టెంట్ ఎండి యాసీన్, జూనియర్ అసిస్టెంట్ జెడ్ కిరణ్ కుమార్, టైపిస్ట్ కమర్ సుల్తాన్, మునగాల పంచాయతీ కార్యదర్శిటి.చంద్రశేఖర్,అక్షిత, కవిత,విజయలక్ష్మి,కంప్యూటర్ ఆపరేటర్ మొలుగూరి రమేష్, ఉమా, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి జీవితాన్నీ మలిచేది గురువే

## - కష్టపడేవారికి ఎక్కడైనా గుర్తింపు ఉంటుంది

## -ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 6 :**

కష్టపడి పనిచేసే ఉపాధ్యాయులకు ఎక్కడైనా గుర్తింపు ఉంటుందని మానూర్ మండలం అతిమ్యాల్ గ్రామానికి చెందిన గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు జి.రాజు అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా %ఎజూబజూం% అతిమ్యాల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వెంకట రమణ ఉత్తమ ఉపాధ్యాయునికి ఎంపికయ్యాడు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం అతిమ్యాల్ పాఠశాలలో జి.రాజు, గ్రామ పెద్దలు అవార్డు అందుకున్న వెంకట రమణ ఉపాధ్యాయునికి పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా జి.రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించి భావి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. కలెక్టర్, ఎస్పి , డాక్టర్ లు కావాలన్న ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు జీవన్ రాథోడ్,మహేష్,శివ,నవీన్, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 8 న ఖేడ్ కు రిపబ్లికన్ పార్టీ అప్ ఇండియా (RPI) రాష్ట్ర అధ్యక్షులు డా గాలి వినోద్ కుమార్ రాక

**నీలగిరి వార్త నారాయణఖేడ్ సెప్టెంబర్ 6:**




నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో ఈ నెల 8న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (%ౌ×%) ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రో. డా. గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నట్లు ఉద్యమ నేత, న్యాయవాది అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకై బహుజన వర్గాలు బీసీ, ఎస్టీ, ఎస్సి, మత మైనారిటీ, పేద వర్గాల ప్రజల కు అధికారం లో వాటా కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యమని, అధికారం లోకి రాని జాతులు అంతరించిపోతాయని రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ కి సిద్దపడాలని అన్నారు.ఈ సమావేశం లో ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# కాంగ్రెస్ పార్టీనాయకులు నూకల వీరారెడ్డి మరణం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

## కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6**

మునగాల:మండల పరిధిలోని నేలమర్రి గ్రామ వాసి,కాంగ్రెస్ నాయకులు నూకల వీరారెడ్డి మరణం వారి కుటుంబానికి తీరని లోటని కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి అన్నారు.శనివారం నేలమర్రి లో వీరారెడ్డి చిత్ర పటానికి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరినాగిరెడ్డి మాట్లాడుతూ, నూకల వీరారెడ్డి మరణం వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి తీరంలోని అన్నారు.ఈకార్యక్రమంలో యం.యస్.విద్యాసంస్థల సీ.ఈ.వో. యస్ యస్ రావు,రణబోతు అప్పిరెడ్డి,ఇంద్రారెడ్డి,పలువురు కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# ఆది వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యనుగంగమ్మ ఒడిలోకి చేర్చినభక్తజనం

**భీమదేవరపల్లి నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శనివారం రోజున ఆది వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాధునికి నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొనినైవేద్యం పిండి పదార్థాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం స్వామివారికి నిమజ్జనం చేసే సందర్భంలో గణనాథునికి కోలాటాలతో నృత్యాలతో సాగా పంపుతూ సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆది వినాయక ట్రస్ట్ వ్యవస్థాపకులు చిదురాల వెంకటేష్ చక్రి, అలుగు భాస్కర్ మరియు ట్రస్ట్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు





# హయత్ నగర్ రైజింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

హయత్ నగర్ పట్టణ కేంద్రం లో రైజింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైజింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసి మెలిసి భగవంతుని నామస్మరణతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. రైజింగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. తమ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దాదాపు 2000 మందికి పైగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం శ్రీనివాస్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నేత నక్క రవీందర్ గౌడ్, భాస్కర్ సాగర్, యూత్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పాక్‌లో అట్టహాసంగా వినాయక నిమజ్జనాలు

**కరాచీ,సెప్టెంబర్6 ప్రతినిధి నీలగిరివార్త:**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎవరి శక్తి కొలదీ వారు వినాయక మండపాలను ఏర్పాటు- చేసుకుని పూజించారు. అనంతరం వినాయక నిమజ్జనాలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా కొందరు హిందువులు వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. అంతేకాదు.. వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని కూడా పూర్తి చేశారు. పాకిస్థాన్‌లోని కరాచీలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అక్కడి హిందువులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భారీ వినాయక విగ్రహాన్ని ఓ ఆటోలో పెట్టి నిమజ్జనానికి తీసుకెళ్తున్నారు ఆ సమయంలో గణపతి బొప్పా మోరియా అంటూ సాంప్రదాయ ధోల్ సంగీతానికి నాట్యం చేశారు. వారిని చూసి రోడ్డు మీద ఉన్న చాలా మంది ముస్లింలు ఆశ్చర్యపోయారు. ఆ ఘటనకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.

నీలగిరివార్త
సంపాదకీయం

# ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !

ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కేంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది.

షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదిరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేథావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు– చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు– వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసు కోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు– వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటాన్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్దం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరికాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతకడం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.

# ముంబైలో ఉగ్ర బెదిరింపులు

## నిందితుడిని పట్టుకున్న పోలీసులు

## స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

**ముంబయి,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది. వినాయక నిమజ్జనం వేళ … ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు– దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్వినీ కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు– నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు– వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో –క్రై–మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ– –టె–ర్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

# ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

## ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి

## కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు– పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు– భారీ వర్షాలు బియాస్, స–÷–లటె–జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు– సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు–, చాలా మంది గల్లంతు అయినట్లు– సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు–, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు– నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

# ప్రశాంతంగా సాగిన నిమజ్జోనోత్సవాలు

## గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు

**హైదరాబాద్,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన పక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు– చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది–కై–oదన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు– తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం

## రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూధర

**హైదరాబాద్,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ. 2. 32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ. 1. 87 కోట్లు– పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ. 2. 32 కోట్లు– పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ– సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు–చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్దులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

**హైదరాబద్,సెప్టెంబర్6 ప్రతినిధి నీలగిరివార్త**

గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్ హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు.

# క్రేన్ కిందపడి విశ్రాంత ఉద్యోగి మృతి

**రంగారెడ్డి,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గాయత్రి నగర్‌లో విషాదం చోటు– చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విశ్రాంత ఉద్యోగి ప్రసాద్‌బాబు (65) క్రేన్ ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్ నడపడంతో నడుచుకుంటూ వెళ్తున్న ప్రసాద్‌బాబు.. వాహనం ముందు టైరు తగిలి కిందపడిపోయాడు. ఆ తర్వాత క్రేన్ అతనిపై నుంచి తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# పారిపోయిన ఇద్దరు రిమాండ్ ఖైదీల పట్టివేత

**అనకాపల్లి,సెప్టెంబర్6ప్రతినిధి నీలగిరివార్త**

తప్పించుకు పారిపోదాం అనుకున్న వారి ఇద్దరి వ్యూహం ఫలించలేదు. తిరిగి మరలా కటకటాలు లెక్కపెట్టాల్సి వచ్చింది. చోడవరం సబ్‌జైలు నుంచి శుక్రవారం పరారైన ఇద్దరు ఖైదీలు ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. మాడుగుల చోరీ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బెజవాడ రాము హెడ్ వార్డర్ వీర రాజుపై సుత్తితో దాడి చేయగా.. నక్కా రవికుమార్ హెడ్‌వార్డర్ వద్ద ఉన్న తాళాలు తీసుకున్నాడు. ఇద్దరూ కలిసి ప్రధాన ద్వారం లాక్ తీసి పరారయ్యారు. పంచాయతీ మాజీ కార్యదర్శి నక్కా రవికుమార్ ఫించను డబ్బు కాజేసిన కేసులో రిమాండ్ ఖైదీగా సబ్‌జైలులో ఉన్నాడు. వీరిద్దరినీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని అనకాపల్లి పోలీసులకు అప్పగించారు.

# వృద్ధుల,రోగుల పాలిట మానవసేవ చేస్తున్న కొత్త కాపు రమాసంజీవరెడ్డి

**ప్రతి శనివారంఅనాధ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం**

**అదే విధంగా దవాఖానాలలో ఉన్న రోగులకు కడుపునిండా అన్నం**

**ఈ శనివారం ఆసుపత్రిలో రోగులకు వీల్ చైర్స్, స్ట్రెచర్స్ తెప్పించి పంపిణీ**

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

ప్రతి శనివారం అనాధ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు,దవాఖానాలలో ఉన్న రోగులకు కడుపునిండా అన్నం పెడుతూ అన్నదానం చేస్తూ, మానవత్వాన్ని చాటుకుంటున్న, అయ్యప్ప స్వాముల ఆరాధ్యుడు పటాన్ చెరువు మాజీ ఎంపీపీ, గురు స్వామి కొత్త కాపు రమా సంజీవరెడ్డి.

పటాన్ చెరువు మండలం పాటి గ్రామంలో ఎంపీటీసీగా సేవలు చేస్తూ అనతి కాలంలోనే పటాన్ చెరువు ఎంపీపీగా ఎన్నికై, అందరికీ సుపరిచితుడుగా పేరున్న రమా సంజీవరెడ్డి రెండోవైపు ఆధ్యాత్మిక చింతన, సామాజిక సేవలు అందిస్తూ శాంతినగర్,శ్రీనగర్ జంట కాలనీలలో గురుస్వామి డాక్టర్ పటేల్ నర్రా బిక్షపతి తో కలిసి అధునాతన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని నిర్మించి నిత్య పూజలు చేస్తున్న జంట గురుస్వాములు పటాన్ చెరువు ప్రాంతానికి సుపరిచితులు. వ్యాపార సంపాదనలో కొంత భాగం సంఘ హితానికి ఖర్చు చేస్తూ ప్రతి శనివారం రమాసంజీవరెడ్డి మిత్ర బృందమైన డాక్టర్ నర్రా బిక్షపతి, అయ్యప్ప స్వామి బ్యాటరీ శంకర్, పవన్ చారి, ప్రభాకర్, బాలాజీ చారి, రవి లతో కలిసి రామేశ్వరంబండ వృద్ధుల ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అల్పాహారంతో పాటు, రుచికరమైన భోజనాలు అందిస్తూ ఆశ్రమంలో ఉన్న పెద్దల దీవెనలు పొందుతున్న రమా సంజీవరెడ్డి.




పటాన్ చెరువు పట్టణంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ దవాఖానా లో ఉన్న రోగులకు ఈ శనివారం ఆహారం అందిస్తున్న సమయంలో ప్రభుత్వ దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ ప్రవీణ వీల్ చైర్స్, స్ట్రెచర్స్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అనడంతో వెంటనే వీల్ చైర్స్, స్ట్రెచర్స్ తెప్పించి పంపిణీ చేశారు. ఎక్కడ దైవచింతన కార్యక్రమాలు ఉంటే అక్కడ మాజీ ఎంపీపీ కొత్త కాపు రమా సంజీవరెడ్డి ఉండడం రమాసంజీవరెడ్డి మానవత్వాన్ని పులువురు స్థానికులు ప్రశంసిస్తున్నారు

# ఆర్టీసీ సమస్యల పరిచేష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తా

**- గానుగాపూర్ సర్వీసు ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు,సెప్టెంబర్ 6 :

ఆర్టీసీ సమస్యల పరిచేష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ అన్నారు. శనివారం తాండూరు డిపో ఆవరణంలో తాండూరు నుండి గానుగాపూర్ కు సర్వీసును ప్రారంభించారు. సి ఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 43 కొత్త బస్సులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాలు, ప్రధాన ప్రాంతాలకు బస్సు సర్వీసులను పంపిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో పాటు నాయకులు, కార్యకర్తలు బస్సులో ప్రయాణం చేసి టికెట్ తీసుకున్నారు. డ్రైవర్, కండక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రయాణికులను రక్షితంగా గమ్యాలు చేర్చడంతో పాటు సమయానికి బస్సులు తీసుకెళ్లే బాధ్యత మీపైనే ఉందని తెలిపారు. ఆర్టీసీకి డ్రైవర్ కండక్టర్ ప్రధానమని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేష్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పట్లోళ్లబాల్ రెడ్డి,. మాధవరెడ్డి, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, మురళీ గౌడ్, ఉత్తమ్ చెంద్, అబ్దుల్ రాహుఫ్, అభిబ్ లాల, కోర్వర్ నగేష్, బాతుల వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జీఎస్టీ తగ్గింపుతో నవాబుపేట్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మోది చిత్రపటానికి పాలాభిషేకం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సామాన్యులకు అండగా, ఉపయోగకరంగా మోదీ ప్రభుత్వం జీఎస్టీ పై తీసుకున్న మరో సంచలనాత్మక నిర్ణయం బీజేపీ కేంద్ర నాయకత్వం తీసుకున్న నిర్ణయాన్నికి హర్షిస్తున్న పేద మధ్యతరగతి ప్రజలు నవాబ్ పేట్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం పేద, మధ్యతరగతి ప్రజలకు బీజేపీ సర్కార్ మరో గిఫ్ట్ ఇచ్చింది. వారి జీవన ప్రమాణాన్ని పెంచుకోవడానికి జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రావు మాజీ జిల్లా కార్యదర్శి సారా జగన్ మండల ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, రత్నం సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు, సీనియర్ నాయకులు నర్సింహులు, యువమోర్చా అధ్యక్షులు శ్రీహరి యువ నాయకులు మణికంఠ రెడ్డి, మాణిక్యం నవాబ్ పేట్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ఆంజనేయులు ఆర్కతల బూత్ అధ్యక్షులు మానయ్య పాల్గొన్నారు.




# నిమర్జనానికి వస్తున్న భక్తులకు ఆహారం పంపిణీ

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజిగిరి వినాయక్ నగర్ లోని సిటీ నెట్ షాప్, మరియు ఫోటోషాప్ నిర్వాకులు మురారి, హరీష్ యాదవ్, నరహరి, వినాయక నిమర్జనం రోజును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం భక్తులకు పులిహోర,దద్దోజనం, మజిగ, మంచి నీరు పంపిణీ చేస్తున్నారు. నిర్వాహకుడు మురారి మాట్లాడుతూ నేను వినాయక్ నగర్ లో ఇంటర్ నెట్ షాప్ నిర్వహిస్తుంటానని గణనాథుల నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రతి సంవత్సరం మా స్నేహితులతో కలిసి మా సొంత ఖర్చులతో మేము భక్తులకు ఈ విధంగా సేవ చేస్తున్నామని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో హరీష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, మధు, నరహరి, ప్రవీణ్, రవి, రాజమ్మ, ఉష, పూజ, తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూరు, సెప్టెంబర్ 6 :

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 119 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 39,79,000/- విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను , పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్ మండలాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు రూ.96,11,136/- విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ స్వప్న పరిమల్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పట్లోళ్లబాల్ రెడ్డి, మాధవరెడ్డి, నాయకులు రవి గౌడ్, దారాసింగ్, డాక్టర్ సంపత్ కుమార్, మురళీ గౌడ్, ఉత్తమ్ చెంద్, అబ్దుల్ రాహుఫ్, అభిబ్ లాల, కోర్వర్ నగేష్, బాతుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





# రికార్డులన్నీ బ్రేక్! ఏకంగా 1.87కోట్లకు పైగా పలికిన గణేష్ లడ్డూ

**హైదరాబాద్‌లోని బండ్లగూడలో గణేష్ లడ్డూ రికార్డుస్థాయిలో ధర**

ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

హైదరాబాద్‌లోని బండ్లగూడలో గణేష్ లడ్డూ రికార్డు స్థాయిలో ధర పలికింది. ఏకంగా 1.87 కోట్లు పలికింది. బండ్లగూడ జాగీర్ లోని కీర్తి రిచ్మండ్ విల్లాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డూల వేలం నిర్వహించగా 25 మంది బృందంగా ఏర్పడి భారీ ధరకు లడ్డూలను కొనుగోలు చేశారు. కాగా, గణేష్ లడ్డూ గతేడాది కూడా ఇక్కడ రూ.1.26 కోట్లు పలికిన విషయం తెలిసిందే. కాగా, లడ్డూ వేలం ద్వారా వచ్చిన డబ్బుతో పేదలకు సహాయం చేస్తామని ట్రస్ట్ ప్రకటించింది. హాస్టళ్లలోని పేద ప్రజలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. కాగా, ఈ నెల 7న ప్రారంభమైన వినాయక ఉత్సవాలు నేటితో ముగిశాయి. పలు చోట్ల గణేష్ నిమజ్జనాలు వేడుకగా జరుగుతున్నాయి.



# అస్తమించిన 'భాస్కరు'డు టీవీ-5 జర్నలిస్టు దండ భాస్కర్

**ఆయన సేవలు చిరస్మరణీయం వెలకట్టలేనివి**

**భౌతిక కాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్యెల్యే భాస్కర్ రావు**

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన టీవీ-5 జర్నలిస్టు దండ భాస్కర్ (51) సేవలు చిరస్మరణీయం వెలకట్టలేనివని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. దండ భాస్కర్ హఠాన్మరణం పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈదులగూడ కాలనీలో భాస్కర్ నివాసం వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచబడిన భౌతిక కాయాన్ని భాస్కర్ రావు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి పూలమాలతో నివాళి అర్పించారు.

కృషి,పట్టుదల,అంకితభావంతో పనిచేసిన భాస్కర్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో అంచలంచలుగా ఎదిగారని అన్నారు. పరిశోధనాత్మక కథనాలకు ఆయన తొలి ప్రాధాన్యం ఇచ్చేవారని చెప్పారు. జర్నలిజం ద్వారా నల్లగొండ జిల్లా ప్రజలకు భాస్కర్ సుపరిచితులు. ముఖ్యంగా సిటీ కేబుల్ లో ప్రసారమయ్యే వార్తలను చదివే విధానం, వాణిజ్య ప్రకటనలకు ఆయన అందించే వాయిస్ ఓవర్ కు నల్లగొండ జిల్లా ప్రజల్లో నేటికీ చాలా క్రేజీ ఉంది. యువ రిపోర్టర్లు ఆయన రచనా శైలిని స్ఫూర్తిగా తీసుకోవాలని నల్లమోతు భాస్కర్ రావు కోరారు. భాస్కర్ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. కాగా, శు క్రవారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో భాస్కర్ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. భాస్కర్ రావు వెంట పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సాధినేని శ్రీనివాస్ రావు, ఎండీ షోయబ్,పల్నాటి జానకి రెడ్డి, తిరందాస్ విష్ణు, పునాటి లక్ష్మీనారాయణ, నల్లగంతుల నాగాభుషణం, సుధీర్ కుమార్, గణేష్, విలేకరులు తదితరులు ఉన్నారు.



# ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు:ఎంపీడీవో జితేందర్ రెడ్డి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 6

తెలంగాణ ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ ప్రకారం ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉన్నట్టయితే తెలుపవచ్చునని వేములపల్లి ఎంపీడీవో దండ జనార్దన్ రెడ్డి శనివారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎంపీటీ సీ/ జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ల జాబితాను, వేములపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. మొత్తం 38 పోలింగ్ కేంద్రాలు, పురుషులు 9966, స్త్రీలు 10,602, మొత్తం 20,568 ఓటర్లు ఉన్నారు మండల పరిధిలో జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6 తారీకు నుండి.9 తారీఖు వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చు అని ఆయన తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తాండూరు, సెప్టెంబర్ 6 :

ఉత్తమ ఉపాధ్యాయులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. శనివారం తాండూరు మండలం జినుగుర్తి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు నాగప్ప, ఉపాధ్యాయులు జయశ్రీ, , స్వప్నకుమారి, భాగ్యశ్రీ, భానుప్రకాష్, నర్సింహులూలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణ్ బసప్ప, ట్రెజరర్ గౌరీశంకర్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సల్ల దామోదర్, జిల్లా చైర్మెన్ పాసారం బస్వరాజు, యాద్రామి బసనప్ప, మెంబర్ జయంత్, ఎపిపిసి చైర్మెన్ తుల్జమ్మ, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న నర్ర రేఖ బాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

వినాయక చవితి నవరాత్రులలో భాగంగా మండపం వద్ద లడ్డు వేలం వేలంపాటలో ఆదివారం లడ్డు కైవసం చేసుకున్నారు. కమలాపూర్ గ్రామంలో విఘ్నేశ్వర ఆలయం వద్ద టిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ నర్ర రేఖా బాలు స్వామివారి లడ్డు ప్రసాదం అందుకోవడం జరిగింది, లడ్డు పాట కార్యక్రమంలో 33,500 రూపాయలకు కైవసం చేసుకోగా, ఆ అమౌంట్ కమిటీ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్నేశ్వర నవరాత్రుల కార్యక్రమాన్ని దిగ్విజయంగా, ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు, అలాగే స్వామివారి ఆశీస్సులు, చల్లని దీవెనలు గ్రామ ప్రజలందరికీ ఇవ్వాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లపు వెంకన్న, రేపని అనిల్, నర్రా కిరణ్, నర్ర కిషోర్, గండికోట ప్రసాద్, రేపని అభి, బోదాస్ రాములు, రేపని శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# రైతులకు యూరియా సరిపడా వెంటనే అందించాలి

**మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 7**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగినది మద్దిరాల మండల కేంద్రంలో శనివారం రైత్రంగానికి సరిపడా యూరియాను వెంటనే అందించాలని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మద్దిరాల మండల తహసిల్దార్ కార్యాలయం ముందు యూరియా కొరత తీర్చాలని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగం యూరియా కొరకు సొసైటీల ముందు బారులు చేసి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు రాష్ట్రానికి తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఐదు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ ఇళ్ళను అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు పంపిణీ చేశారని తెలిపారు వర్షాకాలం ప్రారంభమైనందున పారిశుధ్యం మెరుగ్గా లేకపోవడంతో ప్రజలందరికీ విష జ్వరాలు వస్తున్నాయని వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత రెండు సంవత్సరాల నుండి వితంతు వికలాంగ వృద్ధాప్య పెన్షన్ల కోసం దరఖాస్తు పెట్టుకొని ఎదురు చూస్తున్న వారికి నేటికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయలేదని అన్నారు మద్దిరాల మండల కేంద్రం నుండి ముకుందాపురం మీదుగా జి కొత్తపల్లి వరకు పోలుమల్ల నుండి చందుపట్ల చిన్న నెమల నుండి మామిళ్ల మడవ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని



గోరంట్ల గ్రామంలో పునాదుల వరకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయాలని అన్నారు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరించాలని తెలిపారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారులు పాలనలో అభివృద్ధి జరగడం లేదని అన్నారు ప్రజల ప్రజా సమస్యలను పరిష్కారం చేయలేక పోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు తీవ్రతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి పోలోజు సైదులు సిపిఎం మండల కమిటీ సభ్యులు దికొండ ఉపేందర్ కల్లెపల్లి భాస్కర్ పాల్వాయి కవిత చిదిరాల నారాయణ పాతూరు మల్లారెడ్డి పెరుమళ్ళ మోష బొబ్బిలి మేనయ్య నాయకులు గంధసిరి ఎల్లయ్య ధనమ్మ రాంబాబు వీరయ్య దూదిగామ మలుసూరు కన్నవీరన్న వల్లపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాలుగా దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రావిరాల నాగరాజు సువర్ణ ల ను శనివారం గాంధీనగర్ కాలనీవాసులు వారి నివాసంలో శాలువాతో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులను సన్మానించుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం తమ జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడుపుతూ కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపి కేక్ కోసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి గోపాల్ గీత, ముసిని అంజన్ నాగలక్ష్మి, వనం జగదీశ్వర్ సుజాత, సాదు రాము లక్ష్మి, కరుణాకర్ జ్యోతి, వడ్డేపల్లి పార్థు, పున్న శ్రీతన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం తన సర్వస్థాన్ని ధారపోసి బోధనా అందించే ఉపాధ్యాయులు దేశానికే మార్గదర్శకులు అని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ అధ్యక్షులు ఇడం రాములు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందంపేట మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డిదని అన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు . అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించి విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు శ్రీనయ్య డిసి గాజుల రాజేష్ ,చేపూరి భీష్మ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వేణు మాధవ్ , ఉషారాణి ,పాఠశాల చైర్మన్ తిరుపతమ్మ, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెరిగిన హమాలి రేట్లు - పల్లా దేవేందర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేవరకొండ లోని ఎరువుల షాపుల దిగుమతి హమాలి రేట్లు పెంచుకోవడం జరిగిందని లిఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి తెలిపారు.శనివారం దేవరకొండ మార్కెట్ యార్డ్ లో జరిగిన ఫెర్టిలైజర్స్ షాప్ ల యాజమాన్యం మరియు ఏఐటీయూసీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో పరస్పర అంగీకారము మేరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలిరేట్లూ పెంచుకోవడం జరిగిందని దేవేందర్ రెడ్డి తెలిపారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే అగ్రిమెంట్లో గతము లో ఉన్నటువంటి రేట్లపై 15% ఆధనంగా పెంచుకోవడం జరిగినది అన్నారు. ఎగుమతి దిగుమతి హమాలి రేట్ల తో పాటు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తీర్మానించారు. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి అండగా నిలబడి నిరంతరము రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో లిఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి జె వెంకట్రాములు ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కోశాధికారి దాచేపల్లి రమేష్ నీలా రవి జాఫర్ ఈ లింగయ్య పాపయ్య శివ ,కొండల్ రెడ్డి ,రాములు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.




# కుటుంబ పెద్ద చనిపోతే ఆర్థిక సహాయం పొందవచ్చు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

## నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 6:**



కుటుంబ పెద్ద చనిపోయిన పరిస్థితుల్లో కుటుంబానికి సహకారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఒకేసారి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పొందవచ్చని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు.శనివారం ఆమె చండూరు తహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ పెద్ద ఒకవేళ ఏదైనా కారణం చేత మరణించి ఉంటే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అతిపెద్ద కుటుంబం అర్హులని, ఈ పథకం కింద అవసరమైన ధ్రువపత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకుంటే వారం రోజుల్లో వారి కుటుంబ సభ్యుల అకౌంట్లో 20 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ చండూరు మున్సిపాలిటీలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులను పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో దరఖాస్తులను స్వీకరణ వేగవంతం చేయాలని,జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై మున్సిపల్ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువమంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ కుటుంబ ప్రయోజన పథకం పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పరిశీలించారు. చండూరు
డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంవేగవంతం చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి కేజీబీవీ పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్, వాష్ ఏరియాను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వీరి వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మల్లేష్, ఎంపీడీవో యాదగిరి తదితరులు ఉన్నారు.



# చిన్న వడ్డేపల్లి చెరువును సందర్శించిన వరంగల్ సీపీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



నిర్వహిస్తున్న నిమజ్జన కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బంతి పోలీస్ బందోబస్తు ఏర్పాటు లపై నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్న సిపి వరంగల్ ఏఎస్పి శుభం ప్రకాష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపి తన కుమార్తె సన్ ద్రష్టితో గణపతి ప్రతిమను వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేశారు.

# పోలీస్ కంట్రోల్ రూం ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ శనివారం పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం ను సందర్శించారు. ఈ సందర్శనలో కమిషనర్ కంట్రోల్ రూం లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి, అత్యవసర కాల్స్ స్వీకరణ, స్పందన విధానం, డయల్ 100 కార్యకలాపాలను సమీక్షించారు.కమిషనర్ ప్రజల నుండి వచ్చే ప్రతి కాల్‌ను అత్యంత జాగ్రత్తగా, తక్షణమే స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యం అర్ధరాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందిని సమన్వయం చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతో విధులు నిర్వహించాలని.సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని కమిషనర్ తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా కంట్రోల్ రూం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

## ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

## ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్6:**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం స్థానిక ముస్తఫానగర్ లోని పట్టణ ఆర్యోగ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ లను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, మందులు, వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. కుక్క, పాము కాటు మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావద్దన్నారు. ఏఎన్ఎం, ఆశాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. టిబి సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంతమందికి పరీక్షలు చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అవగాహన కల్పించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్ర భవన పరిస్థితి ని, ఏమైనా మరమ్మత్తులు అవసరమున్నది అడిగి తెలుసుకున్నారు.



# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

నిరంతరం వార్త సేకరణలో నిమగ్నమై ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండే నిరంతర శ్రామికులు జర్నలిస్టులని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి అన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కెసి గుప్త జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన జర్నలిస్టుల సన్మాన కార్యక్రమం వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆరవ రోజు జర్నలిస్టు మిత్రులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు జరిగే ప్రతి చిన్న విషయాన్ని ప్రజలకు చేరవేయటంలో రాత్రింబవళ్లు తమ విధులు నిర్వహిస్తారని అన్నారు. సంఘంలో జరిగే స్వచ్ఛంద సేవా సంస్థలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేస్తారని అలాంటి వారిని సన్మానించుకోవడం గొప్ప విషయం అని అన్నారు. అనంతరం జర్నలిస్ట్ లు మదూరి బ్రహ్మాచారి, తల్లాడ చందన్, కొండా శ్రీనివాసరావు, పాల్వాయి జానీ, కొండ్లె కృష్ణయ్య, వాస చంద్రశేఖర్ , నందిపాటి సైదులు, ప్రభాకర్, ప్రవీణ్, జర్నలిస్టులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ. ఈ. సి సింగిరి కొండ రవీందర్, క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐ. పి. సి పబ్బతి వేణుమాధవ్, పబ్బతి ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, డిస్ట్రిక్ గోశాల ఇన్చార్జ్ మిట్టపల్లి రమేష్ ఆర్. సి మిర్యాల సుధాకర్, జడ్. సి చల్లా లక్ష్మయ్య, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్, వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి,పాస్ట్ ప్రెసిడెంట్ భద్రావతి ట్రెజరర్ లకుమారపు పద్మజ, ఓరుగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కలెక్టరేట్ లో క్రీడాకారులను అభినందించిన కలెక్టర్ హనుమకొండ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ హనుమకొండ జిల్లాకు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకాంక్షించారు.

శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 30, 31 వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్ లో అథ్లెటిక్స్ లో అండర్- 16 బాలికల విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన బాలికలు, ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పదిమంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రశంసించి మాట్లాడుతూ గుంటూరులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, కోచ్ లు శ్రీమన్నారాయణ, రమేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ అన్నారు. రంగసాయిపేటలోని మహంకాళి దేవాలయం ముందు శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున సాయంత్రం సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ తన మిత్రులతో కలిసి శ్రీ గణపతి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

ఈ సందర్భంగా డాక్టర్ కంచ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నవరాత్రి ఉత్సవాలను చాలా వైభవంగా నిర్వహించారని, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా మహారాష్ట్ర లోని జాల్నా నగరం నుండి వచ్చిన కళాకారులతో వివిధ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించడం అభినందనీయమని ఇంత ఘనంగా నిర్వహించిన శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులను డాక్టర్ కంచ ప్రసాద్ అభినందించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న వారిలో సబ్ రిజిస్ట్రార్ శివారపు సురేష్ బాబు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, స్థానిక పెద్దలు దామెరకొండ కరుణాకర్, బుక్క సతీష్ కుమార్, శంకేసి గణేష్, ఎం బుచ్చిబాబు లతోపాటు శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కందగట్ల జీవన్ కుమార్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, తివారి మహేష్, శంకేసి వేణు, కందగట్ల అభిరామ్, రాజేష్ లు ఉన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రసబసగా మారిన తాడువాయి సర్వసభ్య సమావేశం

## సొసైటీ అవినీతి అక్రమాలపై గత సమావేశంలో తీసుకున్న తీర్మానాలపై చర్యలు తీసుకోని వైనం

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6





మునగాల:మండలపరిధిలోని తాడువాయి ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సర్వసభ్య సమావేశం శ్రీమతి వి ఇందిర పిఐసి అధ్యక్షతన శనివారం నిర్వహించడంజరిగింది, ఎజెండా అంశాలు గతంలో సమావేశపు తీర్మానాలు ఆమోదించుట గురించి 51 ఎంక్వయిరీ నివేదికను గురించి స్వల్పకాలిక దీర్ఘకాలిక మధ్య కాలిక వాయిదా మీరిన అప్పులపై లీగల్ చర్యలు తీసుకొనుట గురించి, పి. ఐ.సి.అనుమతితో ఇతర విషయంలో చర్చించుట గురించి, పై అంశాలపై సమావేశం నిర్వహించుట కొరకు ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో రసాభాసగామారింది, సొసైటీలో 80 లక్షలకు పైగా జరిగిన అవినీతి అక్రమాలపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని, సొసైటీలో తీసుకున్న అమౌంట్ ను రికవరీ చేయాలని, ఒక్కరూ ఇద్దరూ పై మాత్రమే బాధ్యులను చేసి చూపిస్తున్నారని, ఈ అక్రమాల వెనక అధికారులు ఉన్నారని వారిపై కూడాతగిన చర్యలుతీసుకోవాలని,ఎవరైతే అవినీతి అక్రమాలకు పాల్పడ్డారో వారిని శాశ్వతంగా ఉద్యోగంలో నుంచి తీసేయాలని సొసైటీ పరిధిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు సొసైటీ సభ్యులు అన్నారు. అంతేకాకుండా సొసైటీ ద్వారా యూరియా సరిపడా రైతులకు అందడం లేదని తక్షణమే రైతులకు పూర్తిగా యూరియా అందించాలని, రేపాల సొసైటీ ద్వారా యూరియా స్టాక్ పాయింట్ నిర్వహించి రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో పిఎసిఎస్ తాడువాయి ఇన్చార్జి కార్యదర్శి చందా ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల బ్లాక్ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్,మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్రావు,సుంకరి అజయ్ కుమార్,రైతుసంఘంనాయకులు ఎస్కే సైదా, వీరబోయిన వెంకన్న, దొంగరి శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు సొసైటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ ఈ. శ్రీనివాస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని శనివారం ఉదయం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమీషనర్ శ్రీ ఈ. శ్రీనివాస రావు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన అదనపు కమీషనరకు ఆలయ ఈఓ రామల సునీత, అర్చకులు మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడారం ఈఓ శ్రీ యం. వీరస్వామి, ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, సంజీవరెడ్డి, పర్యవేక్షకులు క్రాంతి కుమార్ సిబ్బంది తదితరులున్నారు.

అనంతరం కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి తన జన్మదినోత్సవం సందర్భంగా సతీసమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ కి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ మహామండపంలో శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. తదుపరి వాల్గో ఇన్ఫ్రా సి.ఈ.ఓ ఎం.డి గుంటి శ్రీధర్ రావు, తెలంగాణా టి.పి.సి.సి జాయింట్ సెక్రెటరీ మార్నేని వెంకటేశ్వర్రావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త వీరమల్ల, రవీందర్ రెడ్డిలు ఆలయమునకు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, జారతి వెంకటేశ్వర్లు, మయూరి రామేశ్వర్రావు తదితరులున్నారు.



# ఏ.ఎన్.ఎం.లకు పనిభారాన్ని తగ్గించాలని"8వ తారీఖున

## జిల్లాకలెక్టర్ కార్యాలయంవద్దజరిగే ధర్నాకు పర్మిషన్" కోరుతున్న పి.హెచ్.సి డాక్టర్ వినయ్ కుమార్, కి వినతిపత్రం"

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 6

మునగాల: మండల పరిధిలోని వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఎన్.ఎం.లకు పని భారాన్ని తగ్గించాలని ఎన్సీడీ ఆన్లైన్ సేవలను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏ.ఎన్.ఎం.లు 8వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు పర్మిషన్ కావాలని డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ.ఆరోగ్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు తాము కష్టపడుతున్నప్పటికీ ప్రభుత్వం ఆన్లైన్ సేవలతో పని ఒత్తిడి చేస్తుందని దీనివల్ల మానసిక ఇబ్బందికి గురవుతున్నామని వారుఆవేదన వ్యక్తంచేశారు. 8వ తారీఖునకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నానిర్వహించి.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేస్తామని వారు తెలిపారు,ఈకార్యక్రమంలో ఏ.ఎన్.ఎం.లు.ఎం నరసమ్మ ,ఏ సుచరిత, ఎం లలిత,కే పద్మ , తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ లింగ భేదం, మహిళల ఆర్థికాభివృద్ధి పై వరంగల్ ఎంపీ డా. కడియ కావ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గోవా రాష్ట్రంలో ఫ్రిడ్రిక్ ఎబర్ట్ స్టిఫ్టుంజ్ ఇండియా సంస్థ ఆర్గనైజ్ చేసిన సెమినార్‌లో శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పాల్గన్నారు. ఈ సందర్భంగా మహిళలు డిజిటల్ ప్రపంచంలో ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళల శక్తివృద్ధికి అవసరమైన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారు మాట్లాడుతూ... చిన్న మధ్యతరగతి ఆదాయం కలిగిన దేశాల్లో మహిళలు పురుషుల కంటే 8% తక్కువగా మొబైల్ ఫోన్లు కలిగి ఉన్నారని, స్మార్ట్ ఫోన్ వినియోగంలో 13% తేడా ఉన్నట్లు వివరించారు. 405 మిలియన్ల మంది మహిళలు ఇంకా డిజిటల్ ప్రపంచానికి చేరుకోలేదని, దీని వల్ల మహిళల అభివృద్ధికి పెద్ద ఆటంకమవుతున్నట్లు తెలిపారు. భారతదేశంలో 75% మహిళలు మాత్రమే మొబైల్ ఫోన్ కలిగి ఉండగా, స్మార్ట్ ఫోన్ వినియోగం కేవలం 35% మాత్రమే ఉందని వెల్లడించారు. ఈ డిజిటల్ గ్యాప్ వల్ల మహిళల ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య సేవలు పొందడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు.

మహిళల పురాతన శక్తి ప్రతీకగా వరంగల్ ప్రాంతంలోని చారిత్రక ఘటనలను వివరించారు. కాకతీయ రాణీ రుద్రమదేవి నాయకత్వం, సమ్మక్క - సారలమ్మ పూజలు వంటి చారిత్రక సంఘటనలతో మహిళల శక్తిని వివరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించడం, వడ్డీరహిత రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలను విడుదల, ఆరోగ్యసేవలకు 10 లక్షల వరకూ సౌకర్యం, 2,500 నెలకు ఆర్థిక సహాయం వంటి సమర్థమైన పథకాలు అమలు అవుతున్నట్లు వివరించారు.

డిజిటల్ లో మహిళల అసమానతలు తగ్గించేందుకు తక్కువ ధరకే మొబైల్ డివైసులు అందించడం, డిజిటల్ విద్య, మౌలిక సదుపాయాలు పెంపొందించడం అత్యవసరమని వరంగల్ ఎంపీ డా. కావ్య అన్నారు. ఈ దిశగా ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం గణనీయమైన కృషి చేస్తున్నదన్నారు. ఈ సదస్సులో మహిళ నాయకులు తమిళనాడు ఎంపీ ఆర్.సుధ , ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తోబాటు పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.శనివారం నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్ధాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు.

అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ ఝ కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధ పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమౌళి కేశెట్టి సదానందంఐ ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఓదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ నామస్మరణతో మారి మోగిపోయిన శ్వేతర్క ఆలయం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ గణపతి గా బాసిలెత్తునటువంటి హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు దేవాలయంలో గణపతి స్వామి వారికి విశేష అన్నాభిషేకాన్ని నిర్వహించారు అనంతరం గణపతి దీక్ష స్వాములకు జ్యోతి దర్శనం అందించడం జరిగింది అనంతరం మండల దీక్ష అర్ధ మండల దీక్ష షోడశ దీక్ష ఏకాదశ దీక్ష తీసుకున్న స్వాములందరూ నేడు దీక్ష విరమణ ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణ ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఇరుముడి కట్టుకొని నగర సంకీర్తన చేయడం జరిగింది కాజీపేట పురవీధుల్లో యొక్క నగర సంకీర్తన విశేషంగా జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్ పిఆర్వో మణిదీప్ గంటా శ్రీనివాసరావు వలపదాసు శ్రీనివాస్ శ్రావణి పద్మ తదితరులు పాల్గొన్నారు అనంతరం దీక్ష విరమణ చేసినటువంటి స్వాములకు భక్తులకు అన్నపూర్ణ భవన్లో సామూహిక విశేష అన్నదానాన్ని నిర్వహించారు ఇందులో దేవాలయ కార్యకర్తలు ఉత్సవాల ఇన్చార్జ్ తుమా శ్రీనివాస్ అమర్నాథ్ మహేష్ రెడ్డి పవన్ కుమార్ సాత్విక్ యశ్వంత్ పిట్టల రమేష్ బాబు సునీత మల్లికా అరుణ ఉమారాణి లక్ష్మీ కల్పన సరోజ అనురాధ కవిత వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



జరుగుతుందని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్ల శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.



# పొడిచెట్టి విష్ణువర్ధన్ కు కాకతీయ కీర్తి పురస్కారం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సామాజిక సేవా రంగంలో విశేష కృషి చేసున్న కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను కాకతీయ కీర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శాంతి క్రిష్ణ ఆచార్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ తరపున ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పలు సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్న తెలుగు వ్యక్తులను గుర్తించి పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. విష్ణువర్ధన్ కాకతీయ విశ్వవిద్యాలయంలో సుదీర్ఘ కాలంగా ఉద్యోగిగా సేవలందిస్తూనే ప్రవృత్తి పరంగా పాత్రికేయునిగా ప్రజలకు ఉపయోగపడే అనేక అంశాలను ఉటంకిస్తూ పత్రికా రంగంలో విశేష కృషి చేసిన వ్యక్తిగా,సామాజిక కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తూ,పాల్గొంటూ ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్న సామాజిక కార్యకర్తగా గుర్తించి పై పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 7న కాళోజీ కళాక్షేత్రంలో శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి 40వ వార్షిక వసంతోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో కాకతీయ కళావైభవం పేర నిర్వహించే 1112వ అంతర్జాతీయ వేదికలో ముఖ్య అతిదుల సమక్షంలో విష్ణువర్ధన్ కు కాకతీయ కీర్తి పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు శాంతి కృష్ణ తెలిపారు. పురస్కారానికి ఎంపికైన విష్ణువర్ధన్ ను పలువురు అభినందించారు.

# రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్దే ధ్యేయం

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

రూ.4.35 కోట్ల వ్యయం తో వరంగల్ తూర్పు దేవాలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు.శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు.అనంతరం మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్దంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగం గా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు.కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకుగాను ఆయా శాఖల





నుండిఅనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్ కావేటి కవిత చింతాకుల అనిల్ కుమార్ ఓని స్వర్ణలత భాస్కర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజుల గుట్ట దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు చేసిన మంత్రి కొండ సురేఖ, మేయర్, కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రసిద్ధ శ్రీ గోవిందరాజుల గుట్ట దేవస్థానం అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిమిత్తము గౌరవ మంత్రివర్యులు దేవాదాయ శాఖ కొండా సురేఖ మురళీధర్ రావు విచ్చేసినారు,స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఆలయ చైర్మన్ మర్పల్లి సంజీవరావు సారధ్యంలో సన్నాయి మేళాలతో అర్చక స్వాముల మంత్రు ఉచ్ఛరణములతో పూర్ణకుంభ స్వాగతం పలికారు, కార్పొరేటర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాటలతోనే కాలయాపన చేశాయని ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా దేవాలయాలు కుంటుపడుతున్నాయని అన్నారు, కార్యక్రమానికి మంత్రి తో విచ్చేసిన గౌరవ అతిధులు మేయర్ గుండు సుధారాణి , కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి , దేవాదాయ ఎడిసి శ్రీనివాస్ , దేవాలయ డిసి సంధ్యారాణి , ఏసి రామల సునీత , గౌరీ శంకర్, ఈవో గోవిందరాజుల గుట్ట పి కిషన్ రావు , వరంగల్ ఏఎస్పి శుభం ప్రకాష్ గారు, అందరు కలిసి ఈరోజు శనివారం గోవిందాద్రి సేవాదళ్ భజన మండలి మహిళా సభ్యుల ఆధ్వర్యంలో గోవింద నామకీర్తనలు పలికించారు, మంత్రివర్యులు కొండా సురేఖమ్మ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గోవిందరాజుల గుట్ట కు కావలసిన అభివృద్ధి లక్ష్యంగా నూతన గోశాల ,రూఫ్ వే, రోడ్డు మార్గం, కళ్యాణ మండపం,పుష్కరిణి పునరుద్ధరణ, ఉప్మాలపునరుద్ధరణ, వంటి కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయమని చెప్పారు, భజన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ఆలయ పాలక కమిటీ చైర్మన్ మరిపెల్లి సంజీవరావు సత్యనారాయణ, శారద, నాగరాజు, రామకృష్ణ, నాయకులు చింతాకుల సునీల్, భారతిరమేష్, శ్రీనివా,స్ భాష్పాక సదానందం, మీసాల ప్రకాష్, కొమ్ము శ్రీధర్, కమల్ ,విశాల్, హరీష్ ,రమేష్, అజయ్, అన్వేష్ ,సాగర్ ,మహిళా మణులు ధనలక్ష్మి, శ్రీదేవి, అరుణ ,వాణి ,రేష్మిత ,పద్మ, మంజుల ,సునీత, తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి పాపయ్యకు ఘన నివాళులు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని భగత్ సింగ్ నగర్ నివాసి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య క్యాన్సర్ బారిన పడి మృతి చెందారు. పాపయ్య మృతదేహాన్ని వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం రామన్న పల్లికి తరలించగా కడసారి చూపు కోసం మందమర్రి, రామక్రిష్ణ పూర్, బెల్లంపల్లి, శ్రీరాంపూర్, మంచిర్యాల, గోదావరిఖనిల నుండి కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు పెద్ద





సంఖ్యలో వెళ్ళి శనివారం పాపయ్యకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ సోదర సామానులు, ఆప్త మిత్రులు మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలు, రేణుకుంట్ల ప్రవీణ్, మిర్యాల రాజిరెడ్డి, జంగిల్ రవీందర్ లు మాట్లాడుతూ మేడిపల్లి పాపయ్య సింగరేణిలో మందమర్రి ఏరియాలో మొదటి తరం కార్మికుడు అని అన్నారు. చదువు లేకపోయినా విద్యావంతులు, మేధావులను ఆశ్చర్యపరిచేలా మాట్లాడుతూ కార్మిక ప్రాంత అరటపోరటలను తెలియ చెప్పిన సామాజిక ఉపాధ్యాయులు పాపయ్య అని అన్నారు. తన కుమారులను ఉత్తమమైన మార్గంలో నడిపించి నాయకులుగా తీర్చిద్దారు అని పాపయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం పాపయ్య అంతిమయాత్రలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవీందర్, రాజా రమేష్ లు పాడే మోసి కడసారి వీడ్కోలు పలికారు. ఎఐటియుసి నాయకులు సలేంద్ర సత్యనారాయణ, జొన్నల రాజయ్య, సివి రమణ, పెంద్రి రాజిరెడ్డి, అబ్బాస్, బడికేల సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, సూరిబాబు, ఈశ్వర్, దాసరి రాములు, ఇసాక్, తిరుమల్ రెడ్డి, ముత్తయ్య, బెల్లం అశోక్, రవి, తోట శ్రీనివాస్, సాగర్, బెల్లం అరుణ్, సంతోష్, ముస్తఫా, శ్రీకాంత్, నవీన్, లు పాపయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఉర్సు చెరువులో అట్టహాసంగా గణేష్ నిమర్జనం కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఉర్సు చెరువులో శనివారం రోజున పెద్ద ఎత్తున గణపతి నిమజ్జనం జరిగినది భక్తులు డబ్బు సప్పులతో మేళ తాళాలతో విచ్చేసి చెరువులో నిమజ్జనం చేసినారు మహానగర్ పాలక సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్రేను విద్యుత్ లైట్లు మంచి నీటి సౌకర్యం సమకూర్చినారు చెరువు వద్ద గజ ఈతగాళ్లు ను ఏర్పాటు చేయడం జరిగింది నిమజ్జనం కార్యక్రమం వద్ద 4 0 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి మహానగరపాలక సంస్థ ఎ ఈ సుకృత కిలా వరంగల్ మండల రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ జి సుధాకర్ విఆర్ఏ దర్శనం జవాన్ కృష్ణ సి ఎస్ బి వరంగల్ ఎంఎం బేగ్ లు ఉండి పర్యవేక్షించినారు.



# వినాయక నిమజ్జన తీరును పరిశీలించిన మేయర్

## చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వినాయక నిమజ్జనం తీరును నగర మేయర్ గుండు సుధారాణి శనివారం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద క్షేత్రస్థాయిలో సందర్శించి నిమజ్జన తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియ భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగాలని శుక్రవారం నుండి పూర్తి స్థాయి లో నిమజ్జనం ప్రారంభం అయిందని అట్టి ప్రక్రియ కొనసాగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ క్రేన్లు అందుబాటులో ఉంచడమే కాకుండా విద్యుత్, లైట్ లు ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని నిమజ్జనం అయిపోయేవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులను ఆదేశించారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత







**సెప్టెంబర్ 5 నీలగిరి వార్త**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణం మంత్రాలయం రోడ్డు లోని ఉప్పర కాలనీ నందు అక్రమ రేషన్ బియ్యంను నిల్వ ఉంచారాని జిల్లా అధికారుల సమాచారం తెలపడంతో ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు మరియు వారి సిబ్బంది పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణంలో అక్రమదారులు అధికార పార్టీ పేరు చొప్పుకొని తమ అక్రమాలను కొనసాగిస్తున్నారని సమాచారం వచ్చిందని తెలిపారు. అందుకే నిరుపేదలకు రావలసిన రేషన్ బియ్యం ను పక్కదారి పట్టి ప్రజలకు అందకుండా చేస్తున్నారని, ప్రజలకు రావలసిన రేషన్ బియ్యంను పక్కదారి పట్టిస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు కొంతమంది దళారులు అక్రమ రేషన్ బియ్యం లో అధికార పార్టీ పేరును వాడుకుంటున్నారని వారు తెలిపారు. అలాంటి వాటిని ప్రజలు నమ్మొద్దని ప్రజల కోసమే పని చేసేందుకు ప్రభుత్వ అధికారులు ఎప్పటికీ ఉన్నారని తెలియజేశారు. అవినీతి అక్రమాలపై ఎప్పటికీ నిగా ఉంచి ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శోభాయాత్రలో అపశృతి

### డ్యాన్స్ చేస్తూ కుప్పకూలిన వ్యక్తి

**నారాయణపేట,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జన ఉత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నృత్యం చేస్తూనే ఓ వ్యక్తి కుప్పకూలాడు. నారాయణపేట పురపాలికలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శేఖర్(45) గుండెపోటుతో మృతి చెందాడు. నిమజ్జన ఉత్సవాల్లో డ్యాన్స్ చేస్తూ పడిపోయాడు. విషయాన్ని గమనించిన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సీపీఆర్ చేసి.. స్థానికుల సాయంతో ఓ ప్రైవేటు- ఆస్పత్రికి తరలించారు. అయితే, అప్పటికే శేఖర్ మృతి చెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## హోటల్ లాకర్ నుంచి 60 లక్షల నగదు చోరీ

### లాకర్ పగులగొట్టి దోచుకున్న దుండగులు

**మిర్యాలగూడ,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

ఓ హోటల్లోని లాకర్‌లో భద్రపరిచిన రూ.60 లక్షలకు పైగా నగదును దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శనివారం వెలుగులోకి వచ్చింది. డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హోటల్ వైష్ణవి గ్రాండ్ నిర్వాహకులు గత కొద్ది రోజులుగా తమ వ్యాపారాల ద్వారా వచ్చిన నగదును హోటల్ మొదటి అంతస్తులోని లాకర్‌లో భద్రపరిచారు. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత ఓ దుండగుడు హోటల్‌లోకి ప్రవేశించి.. గది తలుపులు, లాకర్ తాళం పగులగొట్టి నగదు తీసుకెళ్లినట్టు- నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు క్లూస్ టీ-మ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆధారాలు సేకరిస్తున్నట్లు- డీఎస్పీ తెలిపారు. ఒకే వ్యక్తి చోరీకి పాల్పడినట్లు- సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించామని తెలిపారు. విచారణ వేగవంతం చేశామని, త్వరలోనే నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## ముగ్గురు మంత్రులున్నా ఇక్కట్లే

### రైతులకు యూరియా అందించడంలో విఫలం

### మండిపడ్డ మాజీమంత్రి కొప్పల ఈశ్వర్

**కరీంనగర్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా రైతాంగానికి యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్టార్ హోటల్‌లోనే ఉంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. రైతులు యూరియా కోసం తెల్లవారుజాము నుంచే పడిగాపులు కాస్తు , సహనం నశించి ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలను ఒప్పించి ఉమ్మడిజిల్లాకు సరిపోయే రీతిలో యూరియాను తెప్పించడంలో జిల్లా మంత్రులు ఫెయిల్ అయ్యారని విమర్శించారు. మంత్రులు జిల్లాను వదిలి హైదరాబాద్ హోటల్‌లో సమావేశాలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. యూరియాను అడిగితే కేంద్రం ప్రభుత్వం ఇవ్వడం లేదని మంత్రులు విఫల సమాధానం చెబుతున్నారని వెల్లడించారు. నెల రోజులుగా రైతులు సాగు పనులు వదిలి, కోడికూయక ముందే సహకార సంఘాల వద్దకు చేరుకొని క్యూ కడుతున్నారు. అయినా దొరకక తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు. సమైక్య రాష్ట్రంలో మాదిరిగానే చెప్పులను లైన్‌లో పెట్టి గంటల తరబడి నిరీక్షిస్తున్నారని మాజీ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతకు పరిష్కరించాలన్న సోయి పాలకులకు లేకుండా పోయిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలో యూరియా కొరతను తీర్చడానికి మంత్రులు చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.

## పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

### కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో

### ఆరుగురు దుర్మరణం

**గాంధీనగర్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మహల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు- ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జరగడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు-ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్నిమాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించినట్లు- నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

## కవిత ఓ కొరివి దయ్యం

**జోగులాంబ గద్వాల,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్న కవిత కూడా ఓ కొరివి దయ్యం అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో 2-ఇబెూ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## సజావుగా వినాయక విగ్రహాల నిమజ్జనం

### నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

వినాయక విగ్రహాల నిమజ్జనం నిరాటంకంగా కొనసాగుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. కీలకమైన ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల నిమజ్జనం సజావుగా పూర్తయిందన్నారు. విగ్రహాల వాహనాలన్నీ రోడ్లపై క్యూలైన్‌లో వస్తున్నాయన్నారు. చిన్న చిన్న శోభాయాత్రలను ప్రధాన విగ్రహాలతో కలిసి పంపిస్తున్నట్లు- చెప్పారు. నిమజ్జనాల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రధాన మానిటరింగ్ కేంద్రం నుంచి పరిశీలిస్తున్నట్లు- చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు మాకు చక్కగా సహకరిస్తున్నారు. వాహనాలన్నీ రాత్రి 11లోపు ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయని భావిస్తున్నాం. శోభాయాత్రలో డీజేలు వాడకుండా చర్యలు తీసుకున్నాం. రేపు ఉదయంలోపు నిమజ్జనాలు పూర్తవుతాయని భావిస్తున్నాం. రేపు ఆదివారం కాబట్టి ట్రాఫిక్ ఇబ్బందులు రావని భావిస్తున్నాం. రికార్డుల ప్రకారం.. ఇప్పటి వరకు 12,030 విగ్రహాలు నిమజ్జనమయ్యాయి. ఇంకా 4,500 పెద్ద విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉంది. నిమజ్జనోత్సవంలో ఈసారి ఐటీ- అప్లికేషన్‌తో పాటు- శోభాయాత్రల కవరేజ్‌కు 9 డ్రోన్లు వినియోగించాం‘ అని సీవీ ఆనంద్ తెలిపారు.

## భక్తులకు పోస్ట్ ద్వారా బద్రీనాథ్,కేదార్‌నాథ ప్రసాదం

**డెహ్రాడూన్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

చార్‌ధామ్ యాత్ర కోసం ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది భక్తులు ఉత్తరాఖండ్‌కు తరలివస్తుంటారు. అయితే, నిర్ణీత కాలం మాత్రమే దర్శనాలకు అనుమతిస్తుండడంతో అనేక మంది దర్శించుకునేందుకు అవకాశం ఉండదు. ఆ నేపథ్యంలో బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ- కీలక చర్యలు చేపట్టింది. ఈ రెండు ఆలయాల ప్రసాదాలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు పంపించే ఏర్పాట్లు- చేసింది. బద్రీనాథ్-కేదార్‌నాథ్ ప్రసాదాన్ని దేశంలో ఏ ప్రాంతం వారైనా ఆర్డర్ చేసుకోవచ్చని, స్పీడ్ పోస్టు ద్వారా పంపిస్తామని ఆలయ కమిటీ- వెల్లడించింది. ఇందుకు సంబంధించి తపాలా శాఖతో ఒప్పందం చేసుకున్నట్లు- తెలిపింది. 24 గంటల నుంచి 72 గంటల్లోగా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, విదేశాల-కై-తే ఆయా దేశాల దూరాన్ని బట్టి చేరుకుంటుందని తెలిపింది. బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆఫీసులను సంప్రదించి ఇంటి నుంచే ప్రసాదాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు. విదేశాల్లో ఉన్న వారు కూడా ఈ రెండు ఆలయాల నుంచి ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చు.

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

### కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు

**గజ్వేల్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్‌కు అస్వస్థత

### అపోలోకు తరలించి చికిత్స

**హైదరాబాద్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ అస్వస్థతకు గురయ్యారు. దీంతో, ఆయనను జూబ్లీహిల్స్ అపోలో ఆసుప్రతికి తరలించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు- వైద్యులు వెల్లడించారు. శ్రీశైలం దర్శనం కోసం వెళ్లిన ఆయన శనివారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఆయన్ను జూబ్లీహిల్స్???లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన పోలీసు ఉన్నతాధికారులంతా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నా రు. శుక్రవారం నగరానికి చేరుకున్న ఆయన హైదరాబాద్ జోన్ సీబీఐ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రెండు గంటలకు పైగా సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 1న కేంద్రానికి అధికారికంగా లేఖ రాసింది. ఈ పరిణామం జరిగిన వెంటనే సీబీఐ డైరెక్టర్ స్వయంగా హైదరాబాద్‌కు రావడం హాట్ టాపిక్‌గా మారింది.

## చర్లపల్లిలో మాదకద్రవ్యాల ఫ్యాక్టరీ

### నిఘావేసి పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

పేరుకు లాబొరేటరీ.. లోపల తయారు చేస్తున్నది మాత్రం డ్రగ్స్. ఈ కర్మాగారం చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్ లోకెమికల్ ఫ్యాక్టరీ కేంద్రంగా, ఎండీ (మె ఫెడ్రోన్) అనే మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ ముఠా నుంచి సుమారు రూ.12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నా రు. మహారాష్ట్రకు చెందిన మీరాభయందర్, వసాయివిరార్ పోలీసులు కొన్నా ళ్లుగా ఓ డ్రగ్స్ ముఠాపై నిఘా పెట్టారు. ఈ క్రమంలో తమ గూఢాచారులను రంగంలోకి దించి వారాల పాటు- రహస్య ఆపరేషన్ నిర్వహించారు. ముఠా మూలాలు హైదరాబాద్ లోని చర్లపల్లిలో ఉన్నట్లు- పక్కా సమాచారం సేకరించారు. ఈనేపథ్యంలో స్థానిక ఫ్యాక్టరీపై మెరుపుదాడి చేశారు.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

### యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్6నీలాగిరి వార్త :**

ఆదివారం రాత్రి సంపూర్ణ చందగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు- అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

## స్మార్ట్ ఫోన్ల రాకతో లఘుచిత్రాలకు ఆదరణ

**పాలకొల్లు,సెప్టెంబర్6నీలాగిరి వార్త**

స్మార్ట్ ఫోన్లు వచ్చాక లఘు చిత్రాలకు విపరీతమైన ఆదరణ పెరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. లఘు చిత్రాలు ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేయడంతో పాటు- వినోదాన్ని కలిగిస్తున్నాయని చెప్పుకొచ్చారు. శనివారం పాలకొల్లులో జాతీయ తెలుగు సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నాల్గో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మీడియాతో మాట్లాడారు. నేటి యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, కొత్త ఆలోచనలను వెలికి తీసేందుకు లఘుచిత్రాలు దోహదపడుతున్నాయని ఉద్ఘాటించారు. సాంకేతిక పరిజ్ఞానం తోడవడంతో ఎన్నో అద్భుత లఘు చిత్రాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. లఘు చిత్రాల ద్వారా కొత్త దర్శకులతో పాటు-, నటీనటులు తమ ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పాలకొల్లు నుంచి దాసరి నారాయణరావు, కోడి రామకృష్ణ, అల్లు రామలింగయ్య, అనంత శ్రీరామ్, రేలంగి నరసింహారావు ఇలా ఎందరో కళాకారులు రాణించారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# చంద్రగ్రహణం ఆదివారం రాత్రి 10:00 గంటలకు వస్తుంది

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి..**



చంద్రగ్రహణం సందర్భంగా గర్భిణీ స్త్రీలు పాటించవలసిన నియమాలు:- పురోహితులు గంగవరపు ఆంజనేయ శర్మ చంద్రగ్రహణం యొక్క సూచనలు నియమ నిబంధనలు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. తేదీ 7 సెప్టెంబర్ 2025 ఆదివారం రాత్రి 10 గంటలకు చంద్రగ్రహణం స్పర్శ తో ప్రారంభం అయి రాత్రి 1:30 నిమిషములకు చంద్రగ్రహణం పూర్తి (మోక్షం ) అవుతున్నందున ఆ సమయంలో ఎలాంటి పనులు చేయకుండా నిద్రించకుండా , కదలకుండా, గోక్కోవడం చేయకుండా మామూలుగా పడుకుని చూస్తూ కొద్దిగా అవసరమైతే మాట్లాడుతూ నిద్రించకుండా ఉండాలి. ఇక వాస్తవానికి గర్భిణీ స్త్రీలు మాత్రమే కాకుండా మిగిలిన వారు అందరూ రాత్రి 10 గంటలకు చంద్రగ్రహణం సంభవిస్తున్నప్పటికీ ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత భోజనం నిషేధం అంటే చేయకూడదు. కానీ వృద్ధులు, షుగర్ తదితర రోగ గ్రస్తులు, పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు మినహాయింపు ఉంది.గ్రహణం యొక్క మోక్ష కాలం ముగిసిన తర్వాత మోక్ష స్నానం చేయాలనుకుంటే చేయవచ్చు. తల దువ్వరాదు, మామూలుగా తలసరిచేసుకోవచ్చును.గర్భిణీ స్త్రీలు , పైన పేర్కొన్న వారు కూడా మితాహారం , ఫలహారం మాత్రం సాయంత్రం ఐదు లోపు స్వీకరించవచ్చు. ఆరోగ్యంగా ఉండి, ఎన్ని గంటలైనా తినకుండా ఉండగలను అని అనుకునేవారు మధ్యాహ్నం ఒకటి వరకు భోజనం ముగించి ఉండవచ్చు. తదుపరి సాయంత్రం ఐదు లోపు నీరు తీసుకోవచ్చు. ఇక గర్భిణీ స్త్రీలు చంద్ర గ్రహణం సంభవించిన మరుసటి రోజు అనగా సోమవారం మధ్యాహ్నం ఒకటి వరకు తల దువ్వటం, గోళ్ళు కత్తిరించడం, గోళ్లు కొరుక్కోవడం, కూరగాయలు తరగడం, జడ వేసుకోవడం, ఏడవడం, అతిగా నవ్వడం, చేయరాదు.

ఒంటి గంట తర్వాత మామూలుగా నిత్యం చేసుకునే అన్ని రకాల పనులు చేసుకోవచ్చు, మామూలుగా ఉండవచ్చు.

ఇట్లు
యజ్ఞం సంపత్కుమార శర్మ,
ప్రధానార్చకులు,
శ్రీ సంకష్టహరమహాగణపతి క్షేత్రము,
కామారెడ్డి.

# దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుని చేతుల్లోనే ఉంది

### - అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉత్తమ పౌరులను తయారు చేయాలి- మండల విద్యాధికారి ఎల్లయ్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ లో నిర్వహించుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్య,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు,ఆశయాలతో పంపించడం జరుగుతుందని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజ అభివృద్ధికి బోధపడాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న 16 మందికి నేషనల్ బిల్డర్స్ అవార్డును అందజేయడం జరిగింది.ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు రోటరీ క్లబ్ కు అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్,ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి పర్ష వెంకటరమణ,ప్రాజెక్టు చైర్మన్ శ్రీశైలం,రొటేరియన్స్ నాగభూషణం, డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, సుధాకర్,సంతోష్,ధనుంజయ్, కాశీనాథం లు పాల్గొనడం జరిగింది.







# ఆపరేషన్ సిందూర్ మూడ్రోజుల్లో ముగియలేదు

### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6నీలగిరి వార్త:**

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడం, ముగించడంపై ఆర్మీ చీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ అందరూ అనుకున్నట్లు- మూడు రోజుల్లోనే ముగిసిపోలేదని, చాలా రోజులు కొనసాగిందని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. దిల్లీలో 'ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ద్వివేది మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పాకిస్థాన్‌తో మే 10న యుద్ధం ముగిసిందని మీరు అనుకుంటున్నారు. కానీ కాదు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి ఎస్పీ మహేష్ బి.గీతే

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



సిరిసిల్ల పట్టణంలో జరిగే నిమజ్జన కార్యక్రమాలకు 400 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కూడా నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి

రాజన్న సిరిసిల్ల జిల్లా లో నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యే వరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిసిచాలి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ పుష్షింగ్ పార్టీ లు ఏర్పాటు నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేసి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి నిమాజ్జానానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్నిశాఖల సమన్వయంతో పని చేస్తున్నాం అని ఎస్పి తెలిపారు ఇచ్చట జిల్లా పోలీస్ అధికారులు సీఐలు ఎస్ఐ లు ట్రాఫిక్ ఎస్ఐ లు తదితరుల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో నూతన ఈఓ రమాదేవి కి రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సన్మానం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ పార్వతీ రాజన్న దేవస్థానం వేములవాడలో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈఓ రమాదేవి తమ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అందరూ పాల్గొని నూతన ఈఓ రమదేవి కు శుభాకాంక్షలు తెలిపారు ఇచ్చట రాజన్న ఆలయ యూనియన్ అధ్యక్షులు కూరగాయాల శ్రీనివాస్ ఏఈఓ సూపర్డెంట్లు ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.






# 15న కామారెడ్డి పట్టణంలో సీఎం బహిరంగ సభ ఏర్పాట్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన వేదిక పైనే, అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని అమలు చేసుకునీ సంబరాలు చేసుకుంటూ ఈనెల 15న కామారెడ్డి పట్టణంలో బహిరంగ సభ ఏర్పాట్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి నివాసంలో బహిరంగ సభ సన్నాహక సమావేశం పాల్గొన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క,

తేదీ. 7-9-25 నాడు కామారెడ్డి పట్టణంలో ఇన్చార్జి మంత్రి సీతక్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కామారెడ్డి పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారుబహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, మరియు జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొనే అవకాశంకాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి శాసనసభ సమావేశాల్లో బిల్లు పై ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు ఆశలు నెరవేరుస్తూ ఎన్నికల్లో వారికి 42% రిజర్వేషన్ తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది

కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకం నిలుపుకుంది నాడు కులగనన సర్వే జరుగుతుంటే, బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారు.వివరాలను ఎలా ఇస్తాం? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం?" అంటూ మాట్లాడారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలను మిస్‌లీడ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు పిలిచి మరి బహిరంగ సభ పెట్టి సంబరాలు జరుపుకుంటాం అన్నారు



# మర్రిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ 5 వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం మర్రిమడ్ల లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ 5 వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ సీత లక్ష్మీ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఎస్పీ మహేష్ బి గీతే వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆర్డీఓ రాధాబాయి గేమ్స్ కి హాజరైన తెలంగాణ రాష్ట్రం నుండి 23 ఏకలవ్య పాఠశాలల కి చెందిన 1100 మంది విద్యార్థులు మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# వేములవాడ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత ఆసుపత్రి అధికారులకు అంబులెన్స్ ను అందజేసిన బీజేపీ వెహికల్ ఇంఛార్జ్ శ్రీనివాస రెడ్డి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్ ను అందించారు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వెహికల్ ఇంఛార్జీ సాంబాయిపల్లి శ్రీనివాసరెడ్డి అంబులెన్స్ తో పాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంత గానో ఉపయోగపడనుంది బండి సంజయ్ గతంలోనూ వేములవాడ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు కరోనా సమయంలోనూ వేలాదిమందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సట్రేటర్స్ రక్త దానం చేశారు త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ సీఎస్సార్ కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడ సహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారు అని తెలిపారు.



# ఈ నెల 8వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

### వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు
### అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి
### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ హాస్పిటల్ లో ఏర్పాట్లు చేస్తున్నారు సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నారు ఆపరేషన్ చేయించుకోవాలనుకునే వారుఆపరేషన్ చేయించు కోవాలనుకునే వారు తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు రూ 220 రక్తం పరీక్ష కోసం చెల్లించాలి తినడానికి ఒక ప్లేట్ గ్లాస్ రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత బోజన వసతి కల్పించడం జరుగుతుందిఉచితంగా బస్సులో తీసుకువెళ్లి మళ్లీకంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి మళ్లీ తీసుకురావడం జరుగుతుంది ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు కంటి అద్దాలు ఇవ్వబడును సద్వినియోగం చేసుకోవాలి కంటి ఆపరేషన్ చేయించుకునే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావలసిన పత్రాలు వెంట తీసుకురావాలి పూర్తి వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు డాక్టర్ సంతోష్ కుమార్ 90003 02223లయన్ బచ్చు వంశీకృష్ణ 91776 81744లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్ 97044 28009ఇట్టి నెంబర్ల లో సంప్రదించగలరని తెలిపారు.




# టీమిండియా జెర్సీలపై 80% తగ్గింపు

టీమిండియా అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్. అడిడాస్ సంస్థ అధికారిక భారత క్రికెట్ జట్టు జెర్సీలపై భారీగా ధరలు తగ్గించింది. ఏకంగా 80% వరకు డిస్కౌంట్లు అందిస్తోంది. 2023 నుంచి భారత క్రికెట్ జట్టుకు కిట్ స్పాన్సర్‌గా ఉన్న అడిడాస్, ఇప్పటి వరకు అభిమానులకు జెర్సీలు, ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయించింది. కానీ ఇప్పుడు చాలా తక్కువ ధరకే అధికారిక అడిడాస్ టీమ్ ఇండియా క్రికెట్ గేర్‌ను సొంతం చేసుకోవడానికి మంచి అవకాశం లభించింది.డిస్కౌంట్‌తో అమ్ముతున్న జెర్సీలపై డ్రీమ్?11 లోగో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో డ్రీమ్11 టీమ్ ఇండియాకు లీడ్ స్పాన్సర్‌గా ఉండేది. అయితే, భారతదేశంలో రియల్-మనీ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై కొత్త చట్టాల వల్ల, బీసీసీఐతో దాని ఒప్పందం ముగిసింది. ఇప్పుడు బీసీసీఐ నేషనల్ టీమ్ లీడ్ స్పాన్సర్ హక్కుల కోసం కొత్తగా అప్లికేషన్లను స్వీకరిస్తోంది. దీంతో డ్రీమ్11 లోగో ఉన్న జెర్సీలను అడిడాస్ భారీ డిస్కౌంట్‌లతో అమ్ముతోంది.




# డగౌట్ సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ కెప్టెన్ ధోనీ

మహేంద్ర సింగ్ ధోనీపై రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం, పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డగౌట్ నుంచి సలహాలు తీసుకోని ఏకైక ఐపీఎల్ సారథి ధోనీనే అని తెలిపాడు. ప్రస్తుతం క్రికెట్ కూడా ఫుట్‌బాల్ మాదిరిగా మారిందని, కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిలబడి ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారని పాంటింగ్ పేర్కొన్నాడు.తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రికీ పాంటింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. 'క్రికెట్ కూడా ఇప్పుడు ఫుట్‌బాల్ ఆటలా మారింది. కోచ్‌లు బౌండరీ లైన్ వద్ద నిల్చొని ఆటగాళ్లకు నిరంతరం సలహాలు ఇస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఇలా డగౌట్ నుంచి సలహాలు తీసుకోని కెప్టెన్లు చాలా అరుదు. బహుషా.. ఐపీఎల్‌లో ఇలా డగౌట్ నుంచి సలహాలు తీసుకొని ఏకైక కెప్టెన్ ధోనీనే.ధోనీ తన నిర్ణయాలపై పూర్తి నమ్మకంతో ఉంటాడు. మ్యాచ్ సమయంలో డగౌట్ నుంచి వచ్చే సలహాలపై ఏ మాత్రం ఆధారపడడు. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ మైదానంలో సారథులకు సలహాలు ఇవ్వడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కానీ ధోనీ మాత్రం ఎవరీ సలహాలు తీసుకోడు. ఇదే అతన్ని ప్రత్యేకమైన సారథిగా నిలబెట్టింది. ఐపీఎల్‌లో అత్యంత నిలకడగా రాణించే జట్లలో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. ఇందుకు ధోనీ నాయకత్వమే కారణం.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌లో తమ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చామని కూడా రికీ పాంటింగ్ గుర్తు చేసుకున్నాడు. 'మా తొలి ఐపీఎల్ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చాలా సలహాలు ఇచ్చాం. గేమ్‌లో చేయాల్సిన విషయాలపై అయ్యర్ తరుచూ ప్రశ్నలు అడిగాడు. టైమ్ ఔట్ సమయంలో కెప్టెన్లు, సీనియర్ ఆటగాళ్లతో మాట్లాడేందుకు కోచ్‌లకు అవకాశం ఉంటుంది.'అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025 సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకోవడంతో ధోనీనే మళ్లీ జట్టును నడిపించాడు. కానీ సీఎస్‌కే ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. 14 మ్యాచ్‌ల్లో 4 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ధోనీ 13 ఇన్నింగ్స్‌ల్లో 135.17 స్ట్రైక్ రేట్‌తో 196 పరుగులే చేశాడు.

## యాంకర్

# యేషా సాగర్‌తో రింకూ సింగ్ ముచ్చట్లు

రింకు సింగ్ ఆసియా కప్ కోసం దుబాయ్ చేరుకున్నాడు. కానీ, అక్కడికి వెళ్లే ముందు, ఈ సిక్సర్ కింగ్ యూపీ టీ20 లీగ్‌లో మీరట్ మావెరిక్స్ జట్టు తరఫున ఆడుతున్నాడు. అక్కడ అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. అయితే, మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో, అతని జట్టు కాశీ రుద్రాస్ చేతిలో 5 పరుగుల తేడాతో ఓడిపోయింది. రింకు సింగ్ జట్టును గెలిపించడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. అతను 23 బంతుల్లో 40 పరుగులు కూడా చేశాడు. కానీ చివరి ఓవర్‌లో అతని వికెట్‌తో మీరట్ మ్యాచ్ ఓడిపోయింది. మ్యాచ్ ముగిసిన తర్వాత, యూపీ టీ20 లీగ్ యాంకర్ యేషా సాగర్ రింకు సింగ్‌తో మాట్లాడింది. ఈ సమయంలో భారత ఆటగాడు అద్భుతమైన సమాధానం ఇచ్చాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓటమి తర్వాత యేషా సాగర్ రింకు సింగ్‌తో మాట్లాడింది. దీనిపై రింకూ మాట్లాడుతూ, 'మేం మిడిల్ ఓవర్లలో బ్యాటింగ్ చేయడంలో విఫలమయ్యాం. నేను బ్యాటింగ్ చేయడానికి వెళ్ళినప్పుడు, ప్రతి బంతిని బౌండరీ తరలించాల్సి వచ్చింది. కానీ, అదృష్టం మాతో లేదు. పవర్ ప్లేలో బ్యాటర్స్ విఫలమయ్యారు. లేదంటే, మేం మ్యాచ్ గెలవగలిగేవాళ్ళం' అంటూ తెలిపాడు. ఆ తర్వాత యేషా సాగర్ 'మీరు ఇంకా ఫైనల్‌కు చేరుకోవచ్చు, ఫైనల్‌లో మీరు ఏ జట్టుతో తలపడాలని కోరుకుంటున్నారు' అంటూ ప్రశ్నించింది. దీనిపై రింకు సింగ్ మాట్లాడుతూ, 'నాకు తెలియదు, ఇది నా చివరి మ్యాచ్, నేను ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్తున్నాను. మన జట్టు ఉద్దేశ్యంతో ఆడి ఫైనల్‌కు చేరుకున్న తర్వాత గెలవాలని నేను చెప్పాలనుకుంటున్నాను' అంటూ ముగించాడు.రింకు సింగ్ యూపీ టీ20 లీగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ 9 ఇన్నింగ్స్‌లలో 62 సగటుతో 372 పరుగులు చేశాడు. రింకు స్ట్రైక్ రేట్ 180కి దగ్గరగా ఉంది. అతను 24 సిక్సర్లు, 26 ఫోర్లు కొట్టాడు. రింకు కోసం, ఈ టోర్నమెంట్ ఆసియా కప్‌కు సన్నాహకంగా ఉంది. ఈ గణాంకాలను బట్టి అతని బ్యాట్ ఫామ్‌లో ఉన్నాడని స్పష్టమవుతుంది. అయితే, రింకు సింగ్‌కు ఆసియా కప్‌లో ఆడే అవకాశం లభిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న. రింకు సింగ్ ఫినిషర్ పాత్రలో ఉన్నాడు. అతనితో పాటు, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్ళు ఇప్పటికే ఈ స్థానంలో పోటీగా ఉన్నారు. ఇది మాత్రమే కాదు, ఈ ఆటగాళ్ళు కూడా బౌలింగ్ చేస్తారు. కాబట్టి అలాంటి పరిస్థితిలో రింకుకు అవకాశం లభించడం కష్టంగా అనిపిస్తుంది.



# చరిత్ర సృష్టించిన అజిత్ చౌహాన్

ప్రో కబడ్డీ లీగ్(పీకేఎల్) సీజన్ 12లో యూ ముంబా రైడర్ అజిత్ చౌహాన్ చరిత్ర సృష్టించాడు. పీకేఎల్ 12 సీజన్‌లో ఇప్పటి వరకు ఒకే రైడ్‌లో 6 పాయింట్స్ సాధించిన తొలి ఆటగాడిగా అజిత్ చౌహాన్ రికార్డుకెక్కాడు. శుక్రవారం వైజాగ్ వేదికగా బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో అజిత్ చౌహాన్ ఈ ఫీట్ సాధించాడు. 12 సీజన్ల పీకేఎల్ చరిత్రలో మాత్రం ఒకే రైడ్‌లో ప్రదీప్ నర్వాల్ 8 పాయింట్స్ సాధించాడు. పీకేఎల్ సీజన్ 5లో అతను హర్యానా స్టీలర్స్‌పై ఒకే రైడ్‌లో 8 పాయింట్స్ రాబట్టాడు. అజిత్ చౌహాన్ సిక్స్ పాయింట్స్ రైడ్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో అజిత్ చౌహాన్ 13 రైడింగ్ పాయింట్స్‌తో బెంగళూరు బుల్స్ ఓటమిని శాసించాడు. దాంతో యు ముంబా 48-28 తేడాతో బెంగళూరు బుల్స్‌ను చిత్తు చేసింది. ఈ సీజన్‌లో యు ముంబాకు ఇది మూడో విజయం. అజిత్ చౌహాన్‌కు తోడుగా సతీష్ కన్నన్(6), రింకూ(5) రాణించారు. బెంగళూరు బుల్స్‌లో ఆషిష్ మాలిక్(6), అలీ రేజా(6) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ మ్యాచ్‌ను బెంగళూరు 2-0తో ప్రారంభించినా.. యు ముంబా విజృంభించింది. వరుస పాయింట్స్‌తో దూసుకెళ్లింది. ఫస్టాఫ్ ముగిసే సమయానికి 13-5తో ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత బెంగళూరును ఆలౌట్ చేసిన యు ముంబా.. అదే జోరును కొనసాగించి విజయాన్ని కైవసం చేసుకుంది. మరో మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 37-32 తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. నవీన్ కుమార్(6), రాహుల్(5), రాహుల్ అహ్రీ(6) హర్యానా విజయంలో కీలక పాత్ర పోషించారు. యూపీ యోధాస్‌లో గగన్ గౌడ(13) రాణించినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్ ఆరంభంలో దుమ్మురేపిన యూపీ యోధాస్ 17-12 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. కానీ సెకండాఫ్‌లో పుంజుకున్న హర్యానా.. రైడింగ్, ట్యాక్లింగ్‌లో సత్తా చాటి ప్రత్యర్థిని మట్టికరిపించింది.



# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప-2, కల్కిౌశ) చిత్రాలకు నాలుగు విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు-డిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.







## మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్

# ఎంగేజింగ్‌గా ప్రొద్దుటూరు దసరా : పలాస డైరెక్టర్ కరుణకుమార్

మురళీకృష్ణ తుమ్మ డైరెక్ట్ చేసిన డాక్యుమెంటరీ ప్రొద్దుటూరు దసరా . ఈ డాక్యుమెంటరీ స్క్రీనింగ్‌కు పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్‌తోపాటు ఉదయ్ గుర్రాల, విప్లవ్, మహేశ్ శ్ విట్టా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ.. డాక్యుమెంటరీ అంటే ఎంగేజింగ్‌గా ఉండదని అంతా అనుకుంటారు. కానీ ప్రొద్దుటూరు దసరా చాలా ఎంగేజింగ్‌గా, అద్భుతంగా అనిపించిందన్నాడు. డాక్యుమెంటరీ అంటే ఇలాగే తీయాలనే రూల్‌ను బ్రేక్ చేశారు. యశ్వంత్ నాగ్ మ్యూజిక్, ఆర్‌ఆర్, పాట గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. డాక్యుమెంటరీ ఏఐని వాడుకుని గొప్పగా చూపించారన్నాడు.ప్రొద్దుటూరు దసరాను అద్భుతంగా తీసిన ప్రతీ ఒక్కరి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నాడు డైరెక్టర్ మురళీ కృష్ణ. నా వరకు నేను ప్రయత్నించి ఈ డాక్యుమెంటరీ తీశాను. అందరికీ మా డాక్యుమెంటరీ నచ్చుతుందని ఆశిస్తున్నా. నాకు ఈ ప్రయాణంలో సహకరించిన నిర్మాత ప్రేమ్ కుమార్ ధన్యవాదాలు అని తెలిపారు.




# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది



సైమా వేడుకల వేదికపై సుకుమార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు- గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ- ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్ చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ - రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్-ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది. రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాఉ. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.




# రామ్ గోపాల్ వర్మ గురించి సందీప

మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు- సమాచారం. అందుకే షూటింగ్ షెడ్యూల్స్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేస్తున్నారు.

